

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




చేనేత వస్త్రాలతో


## పండుగ చేద్దాం..

నేతన్నలకు అండగా ఉందాం

నారా భువనేశ్వరి పిలుపు

7

# అసత్యాలను తిప్పికొట్టండి



- వైసీపీ తప్పుడు ప్రచారాల పట్ల అప్రమత్తం
- ప్రభుత్వంపై బురద జల్లడాన్ని ఉపేక్షించొద్దు
- పార్టీ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం
- ప్రజలనుంచి వస్తున్న రెవిన్యూ సమస్యలపై దృష్టి
- అవసరమైతే చట్ట సవరణతో పరిష్కారం
- సీఎంవో అధికారులకు చంద్రబాబు ఆదేశాలు

2 లో

## ఏపీకి వస్తున్న లులు!



- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలం
- సీఎం చంద్రబాబుతో  చైర్మన్ యూసుఫ్ అలీ భేటీ
- ప్రభుత్వ ఆలోచనలు వివరించిన చంద్రబాబు
- సంస్థ ప్రతినిధులతో పలు అంశాలపై సుదీర్ఘ చర్చ
- వైజాగ్,విజయవాడ, తిరుపతిలలో పెట్టుబడులకు ఆసక్తి

- వివరాలు 4 లో..



## సీఎంకు బాధితుల మొర

టీడీపీ కేంద్ర కార్యాలయంలో

చంద్రబాబు అర్జీల స్వీకరణ

- వివరాలు 3 లో..

## ఒళ్లు కొవ్వెక్కి ఇదేం దేశమంటావా..?

- అంత కష్టంగా ఉంటే దేశం విడిచివెళ్లు
- డిక్లరేషన్‌పై సంతకం చేస్తే భారతి ఇంట్లోకి రానివ్వదని భయమా?
- జగన్‌పై సోమిరెడ్డి ధ్వజం

7

## స్వామివారి లడ్డూ కల్తీపై దర్యాప్తు...

తిరుమల చేరుకున్న సిట్

– మూడు రోజుల పాటు తిరుపతి, తిరుమలలో పర్యటన

4

డిక్లరేషన్ ఇవ్వటం ఇష్టం లేకే

# కుంటిసాకులు



- జగన్ తిరుమల వెళ్లకుండా ఎవరూ అడ్డుకోలేదు
- ధార్మిక, ప్రజాసంఘాల హెచ్చరికతోనే 30 పోలీసు యాక్ట్
- లడ్డూ కల్తీపై మాట్లాడమంటే పులకేశిలా వ్యవహరిస్తునాడు
- ఎప్పుడైనా లడ్డూ తిన్నారా? నాణ్యత, రుచిపై మాట్లాడటం సిగ్గుచేటు
- కుల, మతాల చిచ్చుపెట్టేందుకు దళితులను తెరపైకి తెస్తున్నాడు
- టీటీడీ సభ్యులుగా ఒక్కరినైనా దళితులను నియమించాడా?
- దళితురాలినైన నన్ను కూడా వెళ్లకుండా నాడు అడ్డుకున్నారు
- నేను హిందువునని ధైర్యంగా చెబుతున్నా..జగన్ చెప్పగలడా?
- ఇదేం దేశమని వ్యాఖ్యలా..ఆయనకు దేశ బహిష్కరణే సరైనది
- హెూంమంత్రి వంగలపూడి అనిత కౌంటర్

5



తెలుగు తేజోమూర్తి

## కవికోకిల జాషువా

- సీఎం చంద్రబాబు నివాళి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నివాళులర్పించిన ముఖ్యమంత్రి, మంత్రులు, నేతలు

- వివరాలు 2 లో..

జగన్‌ను దేశం నుండి

## బహిష్కరించాలి

- మంత్రి గొట్టిపాటి రవికుమార్ డిమాండ్

- వివరాలు 2 లో..

రాష్ట్ర వ్యాప్తంగా

## చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు

- మంత్రి సవిత వెల్లడి

- వివరాలు 5 లో..

## డిక్లరేషన్ ఇవ్వటం ఇష్టం లేకనే..



- జగన్ తిరుమల పర్యటన రద్దుపై మంత్రి డోలా విమర్శ
- నా మతం, మానవత్వం అంటూ అమాయకత్వం నటిస్తున్నారని ఆగ్రహం

- వివరాలు 8 లో..

చంద్రబాబు కృషితోనే

## జేపీసీకి వక్ఫ్ సవరణ బిల్లు



- అభ్యంతరాలు తెలిపేందుకు 15 మందితో ప్రత్యేక కమిటీ
- హైదరాబాద్‌లో సభ్యులతో సమావేశంలో పలు సూచనలు
- తెలుగుదేశం హయాంలోనే ముస్లింల సంక్షేమం సాధ్యం
- మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్

4

చైతన్యరథం

## స్వర్ణాంధ్ర సాధనకు సూచనలివ్వండి: సీఎం

అమరావతి (చైతన్య రథం): స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలను స్వర్ణాంధ్ర. ఏపీ.జీవోవీ.ఇన్/సజెషన్స్‌కు పంపి అభినందనలను ఇ-సర్టిఫికెట్ ద్వారా అందుకోవచ్చని చెప్పారు. 2047నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ ఏ 2047 వైపు ప్రయాణాన్ని ప్రారంభించామని చెప్పారు. ఏపీ భవిష్యత్తు రూపకల్పనకు పౌరుల సూచనలు ఆహ్వానిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటూ సమష్టిగా స్వర్ణాంధ్రను నిర్మించుకుందామన్నారు.

## అక్షరమే ఆయుధంగా మూఢాచారాలపై పోరాడిన మహాకవి

**- గుర్రం జాషువాకు మంత్రి లోకేష్ నివాళి**



అమరావతి(చైతన్యరథం): అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాల పై తిరగబడిన కవి గుర్రం జాషువా అని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కొనియాడారు. జాషువా జయంతి జయంతి సందర్భంగా శని వారం ఎక్స్ వేదికగా ఆయనకు మంత్రి లోకేష్ నివాళులర్పించారు. అణగారిన వర్గాలకు జరిగిన అన్యాయాలపై సాహిత్య ఉద్యమం ఆరంభించిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అన్నారు. గుర్రం జాషువా జీవించె ప్రజల నాలుకల యందు.. అంటూ మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

## జగన్‌ను దేశం నుండి బహిష్కరించాలి

**- మంత్రి గొట్టిపాటి రవికుమార్ డిమాండ్**



అమరావతి(చైతన్యరథం): దేశ సంప్రదాయాలు పాటించకపోగా వాటిని కించపరుస్తూ బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్న జగన్ రెడ్డిని వెంటనే దేశం నుండి బహిష్కరించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేశారు. ఎలాంటి దేశంలో బతుకుతున్నామో అంటూ చేసిన వ్యాఖ్యలను జగన్‌రెడ్డి తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏ మతానికైనా కొన్ని సిద్ధాంతాలుంటాయని..వాటిని గౌరవిస్తేనే మంచి దేశ పౌరుడవుతారన్నారు. రాజకీయ లబ్ధి కోసం మత విశ్వాసాలు, దేశ సంప్రదాయాలను కించపరిచేలా జగన్ వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. దేశ ప్రజా స్వామ్యం కల్పించిన అవకాశాలతో అత్యున్నత పదవులు పొంది, వాటిని అడ్డం పెట్టుకుని దేశ సంపదను జగన్ కొల్లగొట్టారని ఆరోపించారు. ఇప్పుడు అదే దేశంలో ఉంటూ దేశ సంప్రదాయాలను కించపరుస్తున్నారని మండి పడ్డారు. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధన పాటించాల్సిందేనని తేల్చిచెప్పే సరికి... ఏకంగా దేశాన్ని, లౌకికవాదాన్ని కించ పరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశమన్నా.. దేశ సంప్రదాయాల న్నా ఏమాత్రం గౌరవం లేదనే తన నైజాన్ని జగన్ బయట పెట్టుకున్నారన్నారు. దేశాన్ని, దేశ సంప్రదాయాలను కించ పరిచుస్తూ...భారతదేశంలో మాత్రం జగన్ ఎందుకుండాలని మంత్రి రవి కుమార్ ప్రశ్నించారు.

# అసత్యాలను తిప్పికొట్టండి

- వైసీపీ తప్పుడు ప్రచారాల పట్ల అప్రమత్తం
- ప్రభుత్వంపై బురద జల్లడాన్ని ఉపేక్షించొద్దు
- పార్టీ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం
- ప్రజలనుంచి వస్తున్న రెవిన్యూ సమస్యలపై దృష్టి
- అవసరమైతే చట్ట సవరణతో పరిష్కారం
- సీఎంవో అధికారులకు చంద్రబాబు ఆదేశాలు



అమరావతి (చైతన్య రథం): వైకాపా వేగంగా వ్యాప్తి చేయాలనుకుంటున్న అసత్యాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు సూచించారు. మనం ప్రజలకు నిజంచెప్పే లోపు జగన్ అబద్ధాలను ప్రచారం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వం-పార్టీ సమన్వయంతో కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని చెప్పారు. వాస్తవాలను ప్రజల ముందుంచే విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గొద్దని తేల్చిచెప్పారు. ప్రభుత్వపరంగా ప్రజలకు వాస్తవాలు చెప్పేలోపు వైఎస్సార్‌సీపీ నేతల ద్వారా జగన్ అబద్ధాలు వ్యాప్తిచెందేలా కుట్రలు చేస్తున్నరని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. డిక్లరేషన్‌పై సంతకం చేయటం ఇష్టంలేక తిరుమల పర్యటన రద్దు చేసుకున్న జగన్.. ప్రభుత్వమేదో తనని అడ్డుకున్నట్లుగా చేసిన అసత్య ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టినట్లే భవిష్యత్తు పరిణామాలపట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమావేశమయ్యారు. అనంతపురం జిల్లాలో రాములవారి రథానికి నిప్పు పెట్టిన ఘటనపై పోలీసుల, అధికారుల తీరుపై సీఎం వద్ద పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిందితులు వైఎస్సార్‌సీపీ నేతలు అంటూనే.. రాజకీయ ప్రమేయం లేదనే భిన్నాభిప్రాయాలు పోలీసులు వ్యక్తం చేయటాన్ని నేతలు చంద్రబాబు వద్ద ప్రస్తావించారు. పోలీసులు విచారణ పూర్తి చేయకుండా రాజకీయ ప్రమేయం లేదనడం సరికాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు అత్యుత్సాహంతో ప్రకటనలు ఇవ్వకుండా చూడాలని నేతలు కోరారు. భవిష్యత్తు ఘటనలపై అప్రమత్తంగా ఉంటూ పొరపాట్లు దొర్లకుండా చూసుకుందామని నేతలతో సీఎం అన్నట్లు తెలుస్తుంది

ప్రజలనుంచి సీఎంకి వస్తున్న వినతుల్ని అధ్యయనం చేసేందుకు సీఎం ముఖ్యకార్యదర్శి ఏవీ రాజమౌళి నేతృత్వంలోని బృందం ఎన్టీఆర్ భవన్‌కు వచ్చింది. ప్రజలనుంచి సీఎంకు ఎలాంటి వినతులు వస్తున్నాయి, వాటి సత్వర పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి, తదితర అంశాలపై పరిశీలన జరిపారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేకి ఫిర్యాదు ఇవ్వకుండా నేరుగా సీఎం వద్దకే వస్తున్నారంటే సీఎంకు అందే ఫిర్యాదు సత్వరం పరిష్కారమవుతుందనే నమ్మకంతోనే కాబట్టి, ఆ దిశగా పరిష్కార చర్యలు ఉండాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు.

పార్టీ కార్యాలయంలో వచ్చే వినతుల్లో 40శాతం రాజకీయ అంశాలు, నామినేటడ్ పదవుల దరఖాస్తులు కాగా మిగిలిన 60శాతం ప్రజా సమస్యలే ఉంటున్నాయని సీఎం కార్యాలయం గుర్తించినట్లు తెలుస్తోంది. ఇందులో ఎక్కువగా రెవెన్యూ అంశాలే ఉన్నందున ఒకే తరహా సమస్యవుంటే వాటి పరిష్కారానికి అవసరమైతే చట్ట సవరణ కూడా చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించినట్లు తెలుస్తోంది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు అభ్యర్థుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నేతలను సీఎం ఆదేశించారు.

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌పై సీఎం చంద్రబాబుకు మీడియా ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. మీడియా ప్రతినిధులందరినీ కించపరిచేలా మాట్లాడుతూ బెదిరిస్తున్నారని తెలిపారు. కొలికపూడి తమను బెదిరిస్తూ కించపరిచిన ఆధారాలను మీడియా ప్రతినిధులు సీఎంకు అందచేశారు. ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కోరారు. తనకు అన్ని విషయాలు తెలుసన్న సీఎం సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# తెలుగు తేజోమూర్తి కవికోకిల జాషువా

- సీఎం చంద్రబాబు నివాళి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో నివాళులర్పించిన ముఖ్యమంత్రి, మంత్రులు, నేతలు



అమరావతి(చైతన్యరథం): తెలుగు తేజోమూర్తి.. దళిత వర్గ జ్వాలా స్ఫూర్తి.. సంఘ సంస్కరణే లక్ష్యంగా సాహితిలోకంలో కీర్తి గడించి కులవివక్షను రూపుమాపేందుకు కృషి చేసిన పద్మభూషణ్ గుర్రం జాషువా జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. తెలుగు సాహితీలోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి, సమసమాజ నిర్మాణ స్ఫూర్తిప్రదాత గుర్రం జాషువా అని ఎక్స్‌లో చంద్రబాబు కొనియాడారు. మహాకవి సాహితీ సేవను స్మరించుకుందామని పిలుపు ఇచ్చారు.

అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన రచనలను గుర్తు చేసుకున్నారు. విశ్వమానవ సమానత్వం కోసం ఆయన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. గబ్బిలం, కొత్తలోకం లాంటి గొప్పగొప్ప రచనలతో మానవుల్లో మలినాలను తొలగించేందుకు ఆయన కృషి చేశార న్నారు. కవితా విశారద, కవికోకిల, కవిదిగ్గజ, నవ యుగ కవిచక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధుడై ఎన్నో బిరుదులు అందుకున్నారన్నారు. నేటి యువత కులాల కుంపట్లో ఇరుక్కోకుండా.. సమాజ హితంకోసం పాటుపడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్, మంత్రులు వంగలపూడి అనిత, డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, జంగా కృష్ణమూర్తి, రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్, ఏపీ స్టేట్ కన్స్యూమర్ కౌన్సిల్ చైర్మన్ పీతల సుజాత, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

### యువతకు స్ఫూర్తి భగత్ సింగ్

**- సీఎం చంద్రబాబు**

భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి సీఎం చంద్రబాబు నివాళు లర్పించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలొడ్డిన త్యాగధనుడు. యువతలో చైతన్యం నింపి జాతీయోద్యమానికి ఉత్తేజితుల్ని చేసిన దేశభక్తుడు అని భగత్ సింగ్‌ను ఉద్దేశించి ఎక్స్‌లో సీఎం చంద్రబాబు కొనియాడారు.

# సీఎంకు బాధితుల మొర

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు అర్జీల స్వీకరణ

అమరావతి (చైతన్య రథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. రాష్ట్ర నలుమూలల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజలు, దివ్యాంగులు, విద్యార్థులతో పాటు సాయం కోసం వచ్చిన వారి సాధకబాధకాలను సీఎం ఓపిగ్గా విన్నారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు, ఫిర్యాదులను పరిష్కరిస్తానని హామీఇచ్చారు. పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించారు. వినతుల స్వీకరణకు ముందు గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గుంటూరు పట్టణం, గోరంట్లకు చెందిన తన్నీరు సామ్రాజ్యం అనే దివ్యాంగురాలు తన సమస్యను చెప్తూ... తనకు ఎప్పటి నుండో దివ్యాంగురాలి కోటా లో పెన్షన్ వస్తోందని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ 300 యూనిట్లుకు పైగా వినియోగిం చామన్న కారణంతో పెన్షన్ తొలగించారని మొరపెట్టు కున్నారు. జీవనం సాగించడం కష్టంగా ఉందని, తిరిగి తన పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు.

పల్నాడు జిల్లా, పమిడిమర్రు గ్రామానికి చెందిన గుర్రపుశాల శ్రీనివాసరావు అనే వైసీపీ బాధితుడు మాట్లాడుతూ... తన తండ్రి వారసత్వంగా అన్నదమ్ము లిద్దరికీ రెండెకరాల చొప్పున భూమి ఉందని, గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు ఆ భూమిని ఆక్రమించి దొంగ పట్టాలు సృష్టించారని ఫిర్యాదు చేశారు. పొలం విషయమై సదరు నేతలను అడగ్గా తమపై దాడికి యత్నిస్తున్నారని వాపోయారు.

కృష్ణధర్మ రక్షణ సమితికి చెందిన హిందూ పెద్దలు సీఎంను కలిశారు. గుంటూరు, విజయవాడ జాతీయ రహదారి మధ్య సంరక్షణ లేని గోవుల అక్రమ






రవాణా జరుగుతోందని దీన్ని అరికట్టేందుకు మంగళగిరి సమీ పంలో గోశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్య మంత్రి సహాయ నిధికి తుళ్లూరుకు చెందిన ఆలూరి వెంకటరావు, ఆలూరి ఆదినారయణ రూ.50 వేల చొప్పున విరాళం అందించారు. ఎమ్ శ్యామలారావు రూ.25 వేలు, కె రాజేశ్వరి అనే మహిళ రూ.25 వేలు, విజయనగరానికి చెందిన కె.హారిక రూ.15 వేలు విరాళం అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు.



















చైతన్యరథం

- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలం
- సీఎం చంద్రబాబుతో చైర్మన్ యూసుఫ్ అలీ భేటీ
- ప్రభుత్వ ఆలోచనలు వివరించిన చంద్రబాబు
- సంస్థ ప్రతినిధులతో పలు అంశాలపై సుదీర్ఘ చర్చ
- వైజాగ్, విజయవాడ, తిరుపతిలలో పెట్టుబడులకు ఆసక్తి

# ఏపీకి వస్తున్న లులు!



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో లులు గ్రూప్ ఇంటర్నేషనల్ చైర్మన్ యూసుఫ్ అలీ భేటీ అయ్యారు. ఉండవల్లిలోని తన నివాసంలో మధ్యాహ్నం దాదాపు రెండు గంటలపాటు ముఖ్యమంత్రితో లులు గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ సమావేశం అయ్యారు. ఆయతోపాటు వచ్చిన బృందంతో రాష్ట్రంలో పెట్టుబడులపై చంద్రబాబు చర్చించారు. విశాఖలో మాల్, మల్టీప్లెక్స్, విజయవాడ, తిరుపతిలో హైపర్ మార్కెట్, మల్టీప్లెక్స్ నిర్మించే అంశంపై చర్చలు జరిపారు. అదేవిధంగా రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలో పెట్టుబడులు పెట్టేందుకు లులు గ్రూప్ ఆసక్తి చూపింది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విశాఖలో పెట్టుబడులకు లులు గ్రూప్ నాడు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అయితే తరువాత వచ్చిన ప్రభుత్వ తీరు కారణంగా లులు గ్రూప్ రాష్ట్రంనుంచి వెనక్కి పోయింది. మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ ప్రఖ్యాత సంస్థ లులు గ్రూప్ ఆసక్తి చూపించింది. ఆ సంస్థ చైర్మన్ తన బృందంతో వచ్చి ముఖ్యమంత్రిని కలిశారు. లులు గ్రూప్ చైర్మన్‌తో సమావేశం సందర్భంగా పెట్టుబడులకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రి వారితో చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు తాము సహకారం, ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. లులు గ్రూప్ తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడంపై ముఖ్యమంత్రి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. లులు గ్రూప్‌వంటి సంస్థల రాకతో పారిశ్రామికవేత్తల్లో రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి, చర్చ జరుగుతుందని, ఇది రాష్ట్రానికి మేలు చేస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి తాము తీసుకువస్తున్న నూతన పాలసీల గురించి చంద్రబాబు లులు గ్రూప్ చైర్మన్‌కు వివరించారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపినందుకు ధన్యవాదాలు తెలిపారు. లులు గ్రూప్ చైర్మన్‌తో పాటు హాజరైన సంస్థ ప్రతినిధులను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సత్కరించారు.

# చంద్రబాబు కృషితోనే జేపీసీకి వక్ఫ్ సవరణ బిల్లు

- అభ్యంతరాలు తెలిపేందుకు 15 మందితో ప్రత్యేక కమిటీ
- హైదరాబాద్‌లో సభ్యులతో సమావేశంలో పలు సూచనలు
- తెలుగుదేశం హయాంలోనే ముస్లింల సంక్షేమం సాధ్యం
- మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్



అమరావతి(చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకున్న వక్ఫ్ సవరణ బిల్లు-2024పై ముస్లిం సమాజం నుంచి వివిధ రూపాల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యం లో వారి నుంచి అభిప్రాయ సేకరణ నిమిత్తం బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) వెళ్లేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా జాయింట్ పార్లమెంటరీ కమిటీ నిర్వహించే అభిప్రాయ సేకరణ సమావేశానికి ఏపీ నుంచి 15 మందితో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శనివారం హైదరాబాద్ తాజ్‌కృష్ణలో జేపీసీ చైర్‌పర్సన్ జగ దాంబికా పాల్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం కాగా జేపీసీ కమిటీ ముందు ఏపీ, తెలం గాణ, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఏపీ తరపున నియమించిన 15 మందితో కూడిన ప్రతినిధుల కమిటీ సభ్యులతో వక్ఫ్ సవరణ బిల్లుపై అభిప్రాయాలు వెల్లడించేందుకు అక్కడ జరిగిన సమావేశానికి ముందుగా మంత్రి ఫరూక్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ జాయింట్ పార్లమెంటరీ కమిటీకి వక్ఫ్ సవరణ బిల్లు వెళ్లేలా చేసిన ముఖ్యమంత్రి చంద్ర బాబుకు యావత్ ముస్లిం సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం తరపున ముస్లింలకు మేలు చేకూర్చే అంశాలను సమర్థిస్తూనే, వివాదాస్పద అంశాలపై కమిటీ ముందుంచాల్సిన అభ్యంతరాలు తెలియజేయడం జరిగిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుపై అభిప్రాయ సేకరణ సమావేశంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐఏఎస్ ఉన్నతాధికారులు , మైనారిటీ సంక్షేమ శాఖ, వక్ఫ్ బోర్డు, న్యాయవాద సంఘం, ముతావల్లిల సంఘం, మైనార్టీ సంక్షేమం, హక్కుల కోసం పోరాడే స్వచ్ఛంద సేవా సంస్థలు, ముస్లిం ప్రజా ప్రతి నిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తదితరులను భాగస్వామ్యం చేస్తూ కమిటీ సభ్యులను నియమించి జేపీసీలో పలు కీలక అంశాలను లేవనె త్తడం జరిగిందని మంత్రి తెలిపారు. మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వ హయాం లోనే జరిగిందని, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.

## జేపీసీ అభిప్రాయ సేకరణకు ఏపీ నుంచి హాజరైన ప్రతినిధులు

1.సి.శ్రీధర్, ఐఏఎస్, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్, 2.ఎల్.సుధాకర్‌రావు, మైనార్టీ సంక్షేమ శాఖ డిప్యూటీ కమిషనర్, 3.ఎల్.అబ్దుల్ ఖాదిర్, వక్ఫ్‌బోర్డు సీఈవో, 4.ఎస్.మహ మ్మద్‌అలీ, వక్ఫ్‌బోర్డు డిప్యూటీ సెక్రటరీ, 5.సయ్యద్ ఆదామ్ షఫీ, వక్ఫ్‌బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ, 6.మహమ్మద్ షఫీకుజ్జామన్, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, హైకోర్టు ప్రముఖ న్యాయవాది, 7.డాక్టర్ మున్వార్ హుస్సేన్, మాజీ లా ఆఫీసర్, వక్ఫ్‌బోర్డు మాజీ జేడీ, 8.ఎం.డి.సలీంపాషా, హైకోర్టు ప్రముఖ న్యాయవాది, 9.ఎం.ఎ.ఖలీంబేగ్, గుంటూరు లాలాపేట్ పెద్దమసీద్ ముతావలి, 10.ఎస్.మహమ్మద్ తాహిరుల్లా ఖాద్రి, కడప దర్గా హజరత్ సయ్యద్‌షా అలీ మురాద్ ముతావల్లి, 11.ఎం.షాజహాన్ బాషా, ఎమ్మెల్యే మదనపల్లె, 12.ఎం.ఎ.షరీఫ్, మాజీ ఏపీ శాసనమండలి చైర్మన్, 13.ఎస్.మహమ్మద్ ఇక్బాల్, మాజీ ఐజీ, మాజీ ఎమ్మెల్సీ, 14.ఎం.ఎ.గఫూర్, మాజీ ఎమ్మెల్యే, ఎంఈఎస్ సీవో అధ్యక్షుడు, 15.ఎం.ఫరూక్ షుబ్లీ, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు.



స్వామివారి లడ్డూ వివాదం..

# తిరుమల చేరుకున్న సిట్

మూడు రోజుల పాటు తిరుపతి, తిరుమలలో పర్యటన

తిరుమల (చైతన్యరథం): తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించిన అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ ప్రారంభించింది. కల్తీ నెయ్యి ఘటనలో విచారణ కోసం ప్రభుత్వం 9 మందితో సిట్‌ను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. కమిటీకి నేతృత్వం వహిస్తున్న గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, విశాఖ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు,తిరుపతి ఏఎస్పీ వెంకట్రావు, డీఎస్పీలు సీతారామారావు, శివనారాయణ స్వామి, సీఐలు సత్యనారాయణ, ఉమామహేశ్వర్, సూర్యనారాయణ శని వారం తిరుమల స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం టీటీడీ అధికారులు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపల వైభోవత్సవ మండపం వద్ద సహస్ర దీపాలంకరణ సేవ ఉత్సవమూర్తులను త్రిపాఠి దర్శించుకున్నారు. అనంతరం తిరుమల నుంచి బయలు దేరిన సిట్ సభ్యులు, తిరుపతిలోని పోలీసు అతిథి గృహంలో సమావేశమై కార్యాచరణపై చర్చించారు. మూడు రోజుల పాటు సిట్ బృందం తిరుపతి, తిరుమలలో పర్యటించనుంది. కల్తీ నెయ్యి వినియోగం వెనక ఎవరున్నారనే దానిపై సిట్ విచారణ జరపనుంది.

# డిక్లరేషన్ ఇవ్వటం ఇష్టం లేకే కుంటిసాకులు

మంగళగిరి(చైతన్యరథం): తిరుమల లడ్డూ కల్తీపై మాట్లాడమంటే జగన్‌రెడ్డి పులకేశిలా వ్యవహరిస్తున్నాడని హోంమంత్రి అనిత విమర్శించారు. తిరుమల వెళ్లేందుకు ఇష్టం లేకే ..హిందుత్వంపై విశ్వాసం లేకే సెక్షన్ 30పై కుంటి సాకులు చెబుతున్నాడని, అయనను ఎవరూ అడ్డుకోలేదని మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా సమా వేశంలో మాట్లాడారు. 10 వేల మందితో తిరుమలకు జగన్‌రెడ్డి వస్తారన్న విస్తృత ప్రచారం సోషల్ మీడియా లో జరిగింది. వారి పర్యటనను అడ్డుకుంటామని ప్రజా సంఘాలు, ధార్మిక సంఘాలు ప్రకటించాయి. అందుకే శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీ సులు సెక్షన్ 30 యాక్ట్‌ను అమలు చేశారు.

- ఆయన తిరుమల వెళ్లకుండా ఎవరూ అడ్డుకోలేదు
- ధార్మిక, ప్రజాసంఘాల హెచ్చరికతోనే 30 పోలీసు యాక్ట్
- లడ్డూ కల్తీపై మాట్లాడమంటే పులకేశిలా వ్యవహరిస్తునాడు
- ఎప్పుడైనా తిన్నారా? నాణ్యత, రుచిపై మాట్లాడటం సిగ్గుచేటు
- కుల, మతాల చిచ్చుపెట్టేందుకు దళితులను తెరపైకి తెస్తున్నాడు
- టీటీడీ సభ్యులుగా ఒక్కరినైనా దళితులను నియమించాడా?
- దళితురాలినైన నన్ను కూడా వెళ్లకుండా నాడు అడ్డుకున్నారు
- నేను హిందువునని ధైర్యంగా చెబుతున్నా..జగన్ చెప్పగలడా?
- ఇదేం దేశమని వ్యాఖ్యలా..ఆయనకు దేశ బహిష్కరణే సరైనది
- జగన్‌రెడ్డి వ్యాఖ్యలపై హోంమంత్రి వంగలపూడి అనిత కౌంటర్



ఇది రెగ్యులర్‌గా ఉండే యాక్టే. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఎటువంటి అల్లర్లకు తావులేకుండా తిరుపతి జిల్లా పోలీసులు దాని ని అమలు చేశారు. దాన్ని ప్రజల్లోకి తప్పుగా తీసుకెళ్లి తప్పుదోవ పట్టించాలని జగన్ రెడ్డి మీడియా ముందు వచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. జగన్‌రెడ్డిని సూటిగా అడుగుతున్నా.. ఒక్క నాయకుడిని అయినా హౌస్ అరెస్టు చేశామా? ఒక్క నాయకుడి ఇంటి దగ్గరైనా పోలీసు పహారా పెట్టామా? ఎక్కడా పోలీసులు భారీగా మోహరించిన పరిస్థితి లేదు. వైసీపీ నేతలు భారీగా జనసమీకరణ చేసేందుకు ప్లాన్ చేసుకోవడం, ధార్మిక సంఘ నేతలు జగన్‌రెడ్డిని అడ్డుకుం టామని చెప్పడం తోనే బ్రహ్మోత్సవాలకు, భక్తులకు ఇబ్బంది కలగ కూడదని సెక్షన్ 30 నోటీసులు ఇచ్చారు. అది కూడా అయనకు ఇవ్వలేదు. ఆయనను రావద్దని..వస్తే అరెస్టు చేస్తామని ఎవరూ చెప్పలేదని తెలిపారు.

## సిట్ సాక్షి ఉద్యోగులతో వేయాలా?

జూన్ నెల వచ్చిన లారీల్లోని నెయ్యి సక్రమంగా లేదని భక్తుల నుంచి ఫిర్యాదులు రావ దంతో మిగిలిన నాలుగు ట్యాంకర్లలోని నెయ్యిని ఎన్‌డీడీబీ ద్వారా టెస్ట్ చేయిస్తే.. అందులో జంతువుల కొవ్వుకలిగిన ఆయిల్ కలిసిందని స్పష్టం అయ్యింది. కల్తీపై మాట్లాడకుండా ఎన్‌డీడీబీలో డిస్‌క్లెయిమర్ గురించి మాట్లాడుతున్నా దంటే జగన్ తెలివి బుర్రలో నుంచి మోకాల్లోకి వచ్చిందని అర్థం అవుతుంది. డిస్‌క్లెయిమర్ అనేది ఏ వస్తువు కొన్నా ఉంటుంది.. జరిగిన తప్పును కప్పిపుచ్చు కోవడమే తప్ప జరిగిపోయిన తప్పును ఒప్పుకోవడం, క్షమాపణలు కోరడం చేయడం లేదు. మాజీ స్పీకర్, మరో గ్రేట్ లాయర్ ఇద్దరూ పంది కొవ్వు వాటి రేట్ల గురించి మాట్లాడుతున్నారంటే వారి ఆలోచనను ఏమ నుకోవాలి. దీనిపై సిట్ ఏర్పాటు చేస్తే సొంత మనుష లతో సిట్ ఏర్పాటు చేశారని మాట్లాడుతున్నారు. సిట్ ఏమైనా సాక్షి ఉద్యోగస్తులతో వేయాలో ఏమో? సిట్‌లో ఉన్న ఉద్యోగులు వైసీపీ ప్రభుత్వంలో ఉన్న పోలీసు అధికారులే. వారి తప్పును కప్పెట్టడానికి ఎలాంటి విమర్శలైనా సిగ్గులేకుండా చేస్తారని హితవుపలికారు.

## దళితులంటే అంత చిన్నచూపా?

జగన్ కుటుంబం క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నారని ప్రపంచం మొత్తానికి తెలుసు. డిక్లరేషన్ తీసుకుని తిరుమల శ్రీవారి మీద నమ్మకం ఉందని వెళితే తప్పేంటి? కోడిగుడ్లు విసురుతారు, టమోటాలు విసురుతారని కరుణాకర్ కాకమ్మ కథలు చెప్పడం దౌర్భాగ్యం. సిగ్గుచేటు.

ఒక వేళ వాళ్లు దర్శనానికి వచ్చినా వాళ్లే దాడులు చేయించుకుని గులకరాయి, కోడికత్తిలా మళ్లీ జనాలపై నెపం వేసినా వేస్తారు. హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు పవిత్రమైన అలయాలు, చర్చిలు, మసీదుల్లోకి వెళ్లేప్పుడు అక్కడి ఆచారాలు, సంప్రదాయాలు పాటించడం తప్పనిసరి. జగన్‌రెడ్డి పొరపాటు చేసి కులమతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా దళితులకు ఆపాదించడం సిగ్గుచేటు. అసలు దళితుల గురించి మాట్లాడే అర్హత జగన్‌రెడ్డికి ఎక్కడ ఉంది.

దళితులు అన్న పదం జగన్ నోటి నుంచి రావడానికి కూడా అనర్హుడు. టీటీడీ బోర్డును భ్రష్టుపట్టించిది జగనే. 50 మంది సభ్యులతో పెట్టిన బోర్డులో అరుగురికి నేర చరిత్ర ఉందని హైకోర్టే చెప్పింది. నేడు దళితుల గురిం చి మాట్లాడుతున్న జగన్.. ఆ బోర్డులో ఒక్క దళితుడి కైనా స్థానం ఎందుకు కల్పించలేదు? మా హయాంలో ఇప్పటి మంత్రి డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి బోర్డు మెంబర్‌గా ఉన్నారు.

## నిన్ను చూసి మానవత్వమనే పదమే సిగ్గుపడుతుంది

నేను టీటీడీ బోర్డు మెంబర్‌గా ఉంటే దళితరాలినైన నన్ను కూడా వెళ్లకుండా జగన్ పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో అబాండాలు వేసి వేధించారు. పిచ్చి మూకలు అబాం డాలు వేసినంత మాత్రాన నేను వెంకటేశ్వరస్వామికి దూరం కాలేదు. నేను హిందు వునని ధైర్యంగా చెబుతా ను జగన్‌రెడ్డి చెప్పగలడా? దళితులు అంటే జగన్‌రెడ్డికి ఎందుకు అంత చిన్న చూపు. తిరుమల తిరుపతి దేవస్థానం కింద డిప్యూటీ ఈవోలుగా చాలా మంది దళితులు ఉన్నారు. వెళ్లి చెక్ చేసుకో. నీ హయాంలో లేకపోవచ్చేమో మా హయాంలో దళితుల కు ఎంతో గౌరవం ఉంటుంది. మానవత్వం అని మాట్లాడుతున్నారు.. జగన్‌రెడ్డి మానవత్వం గురించి మాట్లాడితే ఆ మానవత్వం అనే పదమే సిగ్గుపడుతుంది.మానవత్వం గురించి మాట్లా డేటప్పుడు తన బాబాయి గొడ్డలివేటుపై తన చెల్లి ఢిల్లీ చుట్టూ ఎందుకు తిరుగుతున్నది, సొంత చెల్లి షర్మిల రోడ్డెక్కి ఎందుకు వ్యతిరేకంగా మాట్లాడుతుందో ఆలో చించుకోవాలని హితవుపలికారు.

## జగన్‌రెడ్డికి దేశ బహిష్కరణే సరైనది..

ఇదేం దేశమని జగన్ మాట్లాడుతున్నాడంటే దేశం విడిచి పారిపోవడానికి ప్లాన్ చేస్తున్నాడేమోనన్న అను మానం కలుగుతుంది. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని కొల్లగొట్టి బయట దేశాల్లో దాచేసి దేశం విడిచి వెళ్లిపోవడానికి సిద్ధమయ్యే ఇటువంటి మాటలు మాట్లాడుతున్నట్టుంది. దేశ ద్రోహం చట్టం ఉండి ఉంటే జగన్‌రెడ్డి మాటలకు ఆ కేసు పెట్టాలి.

జగన్‌రెడ్డికి దేశ బహిష్కరణ అనేదే సరైనది. భారతదేశంలో పుట్టి ఇతర దేశాల్లో ఉన్నవారు తాము సగర్వంగా తమది భారతదేశం అని చెబుతుంటే.. జగన్‌రెడ్డి భారతదేశంలో ఉండి ఏపీకి ముఖ్యమంత్రిగా చేసి ఇప్పుడు ఐదేందేశం అంటున్నాడంటే ఇతను సెక్యులరిజం గురించి, మానవత్వం గురించి మాట్లాడా నికి అర్హత ఉందా? జగన్‌ను ఎవరూ ఆపడం లేదు. కలాం, షారూక్ ఖాన్, సోనియాగాంధీ వంటి వారు డిక్లరేషన్ ఇచ్చి గోవిందుడిపై నమ్మకం ఉందని స్వామి వారిని దర్శించుకున్నారు. జగన్ హిందుత్వాన్ని గౌరవిం చడం ఇష్టం లేక నేడు కుంటి సాకులు చెబుతున్నాడు. భారతదేశంలో పౌరులు ఇక్కడ ప్రతి సంప్రదాయాన్ని గౌరవించాలి. భక్తులు మనో భావాలు దెబ్బతీసేలా వ్యవ హరించడం సరికాదు. జగన్‌రెడ్డి ఎన్ని వేషాలు వేసినా ఆయనను జనాలు నమ్మే పరిస్థితిలో లేరని హితవు పలికారు.

## లడ్డూ ఎప్పుడైనా తిన్నారా?

చంద్రబాబును ఎయిర్ పోర్టులో ఆపినట్లు జగన్ రెడ్డిని ఎప్పుడూ ఆపలేదు. నిజంగా ఆపాల నుకుంటే ఆయన సెంట్రల్ జైళ్లను విజిట్ చేయగలి గేవాడా? ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు వెళుతుంటే పోలీసు లపై బురదచల్లేందుకు యత్నిస్తున్నాడు. జగన్‌రెడ్డికి అసలు తిరుపతికి వెళ్లడానికి ఇష్టం లేదు. డిక్లరేషన్ ఇచ్చి వెళ్లడానికి అసలే ఇష్టం లేదు. డిక్లరేషన్ ఇచ్చి వెళితే ఆయన ఇంట్లో తల్లికి, చెల్లికి పట్టిన గతే అతనికి పదుతుందేమోననుకునే వెళ్లలేదు. ఆ మర్మమేంటో మరి? బ్రహ్మోత్సవాల సమయంలో రాజకీయ నాయ కులతో పాటు సుప్రీం కోర్టుల జడ్జీలు కూడా వచ్చే అవకాశం ఉంది. శాంతిభద్రతల పరిరక్షణ కోసమే 30 పోలీసు యాక్ట్ అమలు చేశారు. కల్తీ నెయ్యిపై మాట్లాడకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. జగన్ రెడ్డి ఏనాడైనా తిరుమల లడ్డూను టేస్ట్ చేశారా? ఆశీర్వాదం ఇచ్చిన అక్షింతలను పదిసార్లు దువ్వుకుని తీసేసిన వ్యక్తి.. ఎవరైనా లడ్డూ ఇస్తే టిష్యూ పేపర్‌లో చుట్టి పక్కన పెట్టే వీళ్లు లడ్డూ నాణ్యత, టేస్ట్ గురించి మాట్లాడటం దౌర్భాగ్యమని వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు

- మంత్రి సవిత వెల్లడి

విజయవాడ (చైతన్యరథం): చేనేతలకు ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరంలోని పీవీపీ స్క్వేర్ మాల్‌లో ఏర్పాటుచేసిన హాండ్లూమ్ బజార్‌ను శనివారం ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, చేనేత కార్మికులకు, చేనేత పరిశ్రమ అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రస్తుత మార్పులకనుగుణంగా, ట్రెండ్‌కు తగ్గట్లుగా చేనేత దుస్తుల తయారీలో నూతన డిజైన్లను క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో రూపొందిస్తున్నామన్నారు. ఈ డిజైన్లను చేనేత వస్త్రాల తయారీలో వినియోగించేలా



నేతన్నలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల తయారీలో నేచురల్ కలర్స్ వినియోగంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం డిజైన్లు రూపొందించడమే కాకుండా నేతన్నలు తయారు చేసే వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కూడా చంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అంతిమంగా చేనేతలకు మేలు చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమన్నారు.

## చీరను కొనుగోలు చేసిన మంత్రి

అంతకుముందు మంత్రి సవిత...హ్యాండ్లూమ్ బజార్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రతిస్టాల్ వద్దకు వెళ్లి...ఎక్కడి నుంచి వచ్చారు...అమ్మకాలు సాగుతున్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. ఏపీతో పాటు బెంగళూరు, చెన్నై, బికనీర్ సహా ఇతర రాష్ట్రాలకు చెందిన చేనేత కార్మికులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ స్టాల్ వద్ద ఆభరణాలను పరిశీలించారు. ఏ మెటీరియల్‌తో తయారు చేశారో అక్కడి ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించడంలో భాగంగా ఓ స్టాల్ వద్ద చేనేత చీరను మంత్రి సవిత కొనుగోలు చేశారు. చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ప్రతినిధులు రంజన, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# జాషువా స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి

- సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసిన గొప్ప కవి గుర్రం జాషువా
- జయంతి వేడుకల్లో కొనియాడిన మంత్రి కందుల దుర్గేష్
- నలుగురికి గుర్రం జాషువా కవి కోకిల పురస్కారాలు ప్రదానం



విజయవాడ (చైతన్యరథం): ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా అని, సామాజిక ప్రయోజనం కోసమే ఆయన రచనలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. కవి కోకిల, కవి విశారద, కళాప్రపూర్ణ గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషాసాంస్కృతిక శాఖ శనివారం విజయవాడలోని కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ ఎంపిక చేసిన కత్రి సంజీవరావు(శిఖామణి), దుగ్గినపల్లి ఎజ్రా శాస్త్రి, టి.వరప్రసాద్, పి.రమణయ్యలకు 2024 సంవత్సరానికి గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం ప్రధానం చేసిన మంత్రి దుర్గేష్ వారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఒక్కో పురస్కార గ్రహీతకు జ్ఞాపికతో పాటు 50వేల రూపాయల విలువైన చెక్కును ప్రభుత్వం తరపున మంత్రి అందించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పెయింటింగును మంత్రి ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తన కవితాప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి, విశ్వమానవుడు గుర్రం జాషువా అని కీర్తించారు. పద్మభూషణ్ గుర్రం జాషువా అద్భుతమైన సామాజిక కవి అన్నారు. ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని, ఆయన అందించిన స్ఫూర్తికి పునరంకితం కావాలని మంత్రి పిలుపు ఇచ్చారు. కవులు కళాకారులను భుజం తట్టి ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

### సామాజిక రుగ్మతలపై పోరాటం

నాటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా కొందరు ఉద్యమకారులు పోరుబాట పడితే, గుర్రం జాషువా తనదైన రీతిలో సాహితీ మార్గంలో సామాజిక రుగ్మతలను ఎదిరించారని మంత్రి వివరించారు. సామాజిక చైతన్యానికి పెద్దపీట వేసి సాహిత్య ప్రక్రియను సుసంపన్నం చేసిన మహానుభావుడు గుర్రం జాషువా అన్నారు. గుర్రం జాషువా జీవించిన కాలాన్ని పరిశీలిస్తే సామాజిక వ్యవస్థను బాగు చేయడానికి తపించారని, తప్పును నిర్భయంగా చెప్పారన్నారు.

నాడు ఆలయాల్లోకి దళితులకు ప్రవేశం లేదని గుర్తించి వారణాసి విశ్వనాథుడికి 'గబ్బిలం' ద్వారా తన ఆవేదనను సందేశం రూపంలో నివేదించిన కవి గుర్రం జాషువా అన్నారు. సమకాలీన సమాజం పోకడలకు అద్దం పట్టిన కావ్యం గుర్రం జాషువా రచించిన గబ్బిలం అన్నారు. కాటికి వెళ్లాక పెద్ద చిన్న అనే కులాల తేడా లేదని, పేద, ధనిక అనే తారతమ్యం లేదని అందరూ సమానం అనే భావ నను కలిగించిన వ్యక్తి జాషువా అన్నారు. గుర్రం జాషు వా తన ఆత్మ సంతృప్తి కోసమో, రచనలపై మక్కు వతోనో కావ్యాలు రాయలేదని, సమాజ శ్రేయస్సు, సమాజ హితాన్ని కోరి రచనలు చేసారని వివరించారు. 1964లో శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన జాషువా తన లాంటి ఎందరికో మార్గదర్శకులన్నారు. తన రాజ కీయ జీవితంలో తొలి పదవి శాసనమండలి సభ్యుదు గానే ప్రారంభమైందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు.

### స్పష్టమైన కార్యాచరణతో ముందుకు

గుర్రం జాషువా 129వ జయంతిని భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో సాంస్కృతిక వారసత్వాన్ని పునర్జీవింప చేయదానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. సాంస్కృతిక, సాహిత్య వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని, అంధ్రప్రదేశ్‌ను సాహితీపరంగా, కళాపరంగా సుసంపన్నం చేయాలని భావిస్తున్నామన్నారు.రాబోయే రోజుల్లో ఈదిశగా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు.కళలపట్ల అభిరుచి ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశీస్సులతో సాంస్కృతిక కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళతామన్నారు. మన వారిని మనం గౌరవించుకోవడం ద్వారా మన గొప్పదనాన్ని ప్రపంచానికి తెలుపుతున్నామన్నారు. ప్రతిభ ఎక్కడున్నా వెలికితీయడానికి ఏ రకమైన అడ్డంకులు ఉండవన్నారు. సామాజిక చైతన్యానికి అందరం కృషి చేద్దామన్నారు..

ఈ సందర్భంగా కవి సంచిక మాసపత్రిక 50వ సంచికను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో ఆధునిక కవిత్రయం శీర్షిక పేరుతో రాసిన కథనం బాగుందన్నారు.కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు..

కార్యక్రమంలో యువజనాభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రభుత్వ కార్యదర్శి వాడ్రేవు వినయ్ చంద్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, భాషా,సాంస్కృతిక శాఖ సంచాలకులు ఎ.శ్రీనివాస్, పూర్వ సంచాలకులు మల్లికార్జున్,కవి కోకిల గుర్రంజాషువా పురస్కార గ్రహీతలు,శాఖాధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛభారత్‌కి మీరే వెన్నుముక

**- పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి వారి సేవలను ప్రశంసించిన మంత్రి సత్య కుమార్**



అమరావతి(చైతన్యరథం): స్వచ్ఛభారత్ నిర్మాణానికి పారిశుద్ధ్య కార్మికులే స్ఫూర్తి ప్రదాతలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శ్రీసత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన జెఆర్ సిల్క్స్ అధినేత జింక రామాంజనేయులు అందజేసిన దుస్తులను మంత్రి సత్ర కుమార్ శనివారం ఎన్డీఏ కార్యాలయంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు. వారు ప్రతిరోజు సమాజానికి అందించే సేవలు ఎంతో కీలకమైనవన్నార. వారి సమర్థవంతమైన పనితీరు వల్లనే మన పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్మికుల సంక్షేమం, అభివృద్ధిపై మునుపటి కంటే మరింత దృష్టి పెట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం గత 30 సంవత్సరాలుగా మున్సిపాలిటీలో పని చేస్తూ అమూల్యమైన సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులు ఎస్. సాలమ్మ, ఎం పెద్ద నాగప్పల కాళ్లు కడిగిన మంత్రి వారి సేవలను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు కేశవ, పార్థ, సంసన్, బీజేపీ నాయకులు డోలా రాజారెడ్డి, డి.చర్లపల్లి నారాయణ స్వామి, జింక చంద్ర, గోట్లూరు చంద్ర సాకే ఓబులేష్, కోటి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# డిక్లరేషన్ ఇవ్వటం ఇష్టం లేకనే..

- జగన్ తిరుమల పర్యటన రద్దుపై మంత్రి డోలా విమర్శ
- నా మతం, మానవత్వం అంటూ అమాయకత్వం నటిస్తున్నారని ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం): డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకనే జగన్ తిరుపతి పర్యటన రద్దు చేసుకున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విమర్శించారు. డిక్లరేషన్ ఇమ్మంటే నా మతం మానవత్వం అంటూ జగన్ అమాయకత్వం నటిస్తున్నారన్నారు. దళితుడైన సుబ్రహ్మణ్యంను మీ పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబు చంపి డోర్ డెలివరీ చేసినపుడు జగన్ మానవత్వం ఏమైందని ప్రశ్నించారు. తన తండ్రి వివేకానందరెడ్డి హత్యకేసులో న్యాయం చేయాలంటూ.. నీ చెల్లెలు సునీతరెడ్డి కన్నీరు కార్చినపుడు నీ మానవత్వం ఏమైంది? అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదల పొట్ట కొట్టడమేనా నీ మానవత్వం?నాకే ఇలా ఉంటే.. దళితుల పరిస్థితి ఏంటని కులాల గురించి జగన్ మాట్లాడటం సిగ్గుచేటు. హిందువులుగా ఉన్న దళితులు శ్రీవారిని దర్శించుకోవడం లేదా? టీటీడీలో నిబంధనలు కులానికి కాదు మతానికని జగన్‌కి తెలియదా? ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ తన నీచ రాజకీయాలు మానుకోలేదు. ఎవరైనా సరే నిబంధనల్ని గౌరవిస్తూ శ్రీవారిని దర్శించుకోవాలి. అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా డిక్లరేషన్‌పై సంతకం చేశాకే తిరుమల స్వామివారిని దర్శించుకున్నారు. కలాం కంటే జగన్ గొప్పోడా.. జగన్ డిక్లరేషన్ ఎందుకివ్వరని మంత్రి డోలా ప్రశ్నించారు.

# న్యూయార్క్‌లో వివిధ రంగాల ప్రముఖులతో మంత్రి కొండపల్లి భేటీ

- మాస్టర్ కార్డ్ కేంద్ర కార్యాలయంలో ఎంఎస్ఎంఈల అభివృద్ధిపై చర్చ
- ఏపీలో మాంస ఎగుమతి ఆధారిత కేంద్రం ఏర్పాటుకు అప్‌సైడ్ ఫుడ్స్ కంపెనీ సంసిద్ధత
- కృత్రిమ మేధ యూనివర్సిటీ ఏర్పాటు ప్రయోజనాలపై నిపుణులతో సమాలోచనలు





అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ న్యూయార్క్ లో వివిధ రంగాల ప్రముఖులతో శుక్రవారం సమావేశమై రాష్ట్ర ఆర్థిక ప్రగతి, కృత్రిమ మేధ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా కలిగే ప్రయోజనాలు, ఎంఎస్ఎంఈ పరిశ్రమల కోసం మాస్టర్ కార్డు ప్లాట్‌ఫాం ద్వారా సాధిస్తున్న ఆర్థిక ప్రగతి, తదితర అంశాలపై ఆయా రంగ ప్రముఖులతో చర్చించారు.

సామాజిక ఆవిష్కరణలో కృత్రిమ మేధస్సు ప్రయోజనాలపై అవగాహనకు ఎంఎస్ఎంఈ పరిశ్రమల సాంకేతిక, సమ్మిళిత అభివృద్ధి కేంద్రం "మాస్టర్ కార్డ్ కేంద్ర కార్యాలయం"లో పలువురు ప్రతినిధులతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమావేశమయ్యారు. ఎంఎస్ఎంఈ తరహా పరిశ్రమల అభివృద్ధి కోసం రుణాలు ఇచ్చే సంస్థ ప్రతినిధులతోపాటు లబ్ధిదారులు పలువురు మంత్రిని కలిసి పలు అంశాలపై చర్చించారు.

అప్‌సైడ్ ఫుడ్స్ కు చెందిన ఉమా వలేటి మంత్రితో సమావేశమయ్యారు, ఆయనకు చెందిన కంపెనీ సాంకేతికతతో మాంస పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తెస్తోందని తెలిపారు. అప్‌సైడ్ ఫుడ్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఎగుమతి ఆధారిత తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆ కంపెనీ ప్రతినిధులు మంత్రికి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో దూరదృష్టి గల నాయకుడు చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయనున్న కృత్రిమ మేధ యూనివర్సిటీ గురించి నిపుణుడు సౌమిత్ చింతలతో కలిసి మెటా కంపెనీ అజెండా ద్వారా యువతలో నైపుణ్యాన్ని పెంపొందించే అంశాలపై మంత్రి చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో కృత్రిమ మేధ ద్వారా డిజిటల్ ఉద్యోగాల కల్పన, బెంచ్‌మార్క్ డేటా సెంటర్‌ల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# ఆడపిల్లలకు రక్షణ కల్పిద్దాం..బాలికలను చదివిద్దాం

*- మంత్రి కందుల దుర్గేష్ పిలుపు*





నిడదవోలు(చైతన్యరథం): పిల్లలను ఉత్తమ పౌరులుగా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులోని తాలూకా రైస్ మిల్లర్స్ ఫంక్షన్ హాల్‌లో శనివారం సాయంత్రం జరిగిన భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, బాలల అక్రమ రవాణా నివారణ మనందరిపై ఉన్న బాధ్యత అన్నారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై పిల్లలకి అవగాహన కల్పించాలని, ముఖ్యంగా మగపిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపు ఇచ్చారు. కుటుంబంలో మాదిరి బయట ఆడపిల్లలను సోదరి భావంతో చూసేలా మగపిల్లలను తీర్చిదిద్దాలన్నారు. ఆడపిల్లలతో సత్‌ప్రవర్తన కలిగి ఉండేలా చూసుకోవాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కట్టుబడి ఉండాలని కోరారు. బాలల అక్రమ రవాణా నివారించడం, పౌష్టిక ఆహారం లోపం లేకుండా చూడడం మన బాధ్యత అని, ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలన్నింటినీ అందజేస్తామని తెలిపారు..

బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత మనందరిపై ఉందని మంత్రి అన్నారు. 18 ఏళ్లు నిండిన తర్వాతే బాలికలకు వివాహం చేయాలన్నారు, అధికారులు చెప్పినట్లు అప్పుడే వారు పూర్తి స్థాయిలో మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేద్దామన్నారు. సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం అవుదామని సూచించారు.

విద్య విషయంలో అమ్మాయి, అబ్బాయి అనే వివక్ష సరికాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులుకు శీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వారికి పోషకాహార కిట్లు, చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్పిడి కే విజయ్ కుమారి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- హాల్ టిక్కెట్లలో తప్పులుంటే పరీక్షా కేంద్రం వద్ద సరిచేసుకోవచ్చు
- ఇంకా 24,365 మంది అభ్యర్థులు హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి

అమరావతి(చైతన్యరథం): ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ పరీక్షలకు 4,27,300 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 4,02,935 మంది అభ్యర్థులు అంటే 94.30 శాతం మంది అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకున్నారు. ఇంకా 24,365 మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవలసి ఉంది. ఇంతవరకు హాల్ టికెట్‌లను డౌన్లోడ్ చేసుకోని అభ్యర్థులు https://aptet.apcfss.in/ వెబ్‌సైటు నుండి సత్వరమే డౌన్‌లోడ్ చేసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ విషయమై పాఠశాల విద్యాశాఖ.. ప్రతిరోజు అభ్యర్థులకు మొబైల్ ఫోన్ల ద్వారా సందేశాలు పంపిస్తోందన్నారు. హాల్ టికెట్లలో ఏవైనా తప్పులు ఉంటే, అవసరమయిన ఒరిజినల్ సర్టిఫికెట్స్ సమర్పించి పరీక్షా కేంద్రం దగ్గర నామినల్ రోల్స్ లో సరిచేయించుకోవచ్చు అని తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయంలోని సహాయ కేంద్రానికి (ఫోన్ నంబర్లు 9398810958, 6281704160, 8121947387, 8125046997, 7995789286, 9398822554, 7995649286, 9963069286, 9398822618) ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఫోన్ చేసి నివృతి చేసుకోవచ్చునన్నారు. అదే విధంగా grievances.tet@apschooledu.in మెయిల్‌కు సమస్యలను నివేదించి పరిష్కారం పొందవచ్చు అని తెలియజేశారు.

# పేదలందరికీ పక్కా ఇళ్లు.. ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి కొలుసు పార్థసారథి**



మొవ్వ(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతి పేదవాడు పక్కా ఇల్లు నిర్మించుకుని గౌరవంగా జీవించేలా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థ సారధి అన్నారు. కృష్ణా జిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో శనివారం మొవ్వలో నిర్వహించిన మన ఇల్లు- మన గౌరవం హౌసింగ్ లబ్ధిదారుల అవగాహన సదస్సులో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని గృహాలన్నీ పూర్తిచేసేలా కృషి చేస్తుందన్నారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ఒక్కో ఇంటికి రెండున్నర లక్షల రూపాయల వరకు ఇచ్చారని, బీసీ ఎస్సీ ఎస్టీలకు అదనంగా ఇచ్చే వారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో దీనిని తగ్గించి కేవలం రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడు ఇల్లు లేకుండా ఉండరాదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారన్నారు. ఒకసారి మంజూరైన గృహం పూర్తి చేసుకోకపోతే, తిరిగి మంజూరు కాదని, దీనిపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి అందరు ఇళ్ళు నిర్మించుకునేలా చూసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మేస్త్రీలు ఎక్కువగా పిల్లర్లు వేసి పేదలపై అదనంగా భారం మోపుతున్నట్లు తెలిసి, అధికారులను పంపి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు సంపూర్ణంగా నెరవేరుస్తుందని, వచ్చే దీపావళికి రాష్ట్రంలో ఉచిత గ్యాస్ పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు.

పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ వ్యక్తికి గౌరవం విద్య, కుటుంబానికి గౌరవం ఇల్లు అన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బులు వినియోగించుకుని యుద్ధ ప్రాతిపదికన ఇళ్ళు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్ళు నిర్మించుకునే బాధ్యత లబ్ధిదారులు తీసుకుంటే, మౌలిక వసతులు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ప్రస్తుత గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్ధిదారులకు ఇచ్చే 1.80 లక్షల రూపాయలు వినియోగించుకోవాలని, మార్చి నాటికి ఈ



పథకం ముగియనుందన్నారు. తర్వాత బిల్లులు రావని, అందుకే ముందుగానే ఇల్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇల్లు కట్టుకుంటే రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ తదితర మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ వివిధ నిర్మాణ దశలలో ఉన్న గృహాలు సత్వరమే పూర్తి చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం ద్వారా గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి మాసంలోగా ఇల్లు పూర్తి చేసుకుంటే, మార్చిలోగా బిల్లులు వస్తాయన్నారు.

# పల్లగిరి కొండపై ప్రాయశ్చిత్త హోమం

**పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): పల్లగిరి కొండపై కొలువైన శ్రీ వెంకటేశ్వరస్వామి పుణ్యక్షేత్రంలో పుణ్య ప్రాయశ్చిత్త హోమాన్ని శనివారం ఆలయ వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ ప్రాయశ్చిత్త హోమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, కూటమి నేతలు పాల్గొన్నారు. సర్వ దోషాల నివారణకు, లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధరింపజేసేందుకు ప్రాయశ్చిత శాంతి హోమం నిర్వహించినట్లు ఆలయ పండితులు తెలిపారు.

# మానవత్వానికి జగన్ మాయని మచ్చ

**- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్**



విజయవాడ (చైతన్యరథం): కల్తీ నెయ్యితో దైవ అపచారం, భక్తుల నమ్మకాలను దెబ్బ తీసిన జగన్‌రెడ్డి అండ్ కో చేసిన అపచారానికి క్షమాపణలు చెప్పకపోగా విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి రోజుకో రకంగా శ్రీవారి లడ్డూ కించపరిచే విధంగా తన పార్టీ నాయకులతో వివాదాస్పద వ్యాఖ్యలు చేయిస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ మండిపడ్డారు. తిరుమల శ్రీవారిని అన్యమతస్తులు దర్శనం చేసుకోవాలంటే ఆలయ నిబంధనలకు అనుగుణంగా డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనన్నారు. అసలు డిక్లరేషన్ పై సంతకం పెట్టాలనే ఆలోచన జగన్‌కు లేదని, కేవలం రాజకీయంగా దేవుడిని అడ్డుపెట్టుకోవాలని జగన్ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మానవత్వం గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి ఉందా?అని ప్రశ్నించారు. డిక్లరేషన్ ఇమ్మంటే నా మతం మానవత్వం అంటూ జగన్ అమాయకత్వం నటిస్తున్నారు. దళితుడైన సుబ్రహ్మణ్యంను మీ పార్టీ ఎమ్మెల్సీ చంపి డోర్ డెలివరీ చేసినపుడు నీ మానవత్వం ఏమైంది? తన తండ్రి హత్య కేసులో న్యాయం చేయాలంటూ.. నీ చెల్లెలు సునీత రెడ్డి కన్నీరు కార్చినపుడు నీ మానవత్వం ఏమైంది? అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదల పొట్ట కొట్టడమేనా నీ మానవత్వం? హిందువులుగా ఉన్న దళితులు శ్రీవారిని దర్శించుకోవడం లేదా? టీటీడీలో నిబంధనలు కులానికి కాదు మతానికని జగన్‌కి తెలియదా? ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ తన నీచ రాజకీయాలు మానుకోలేదు. ఎవరైనా సరే నిబంధనల్ని గౌరవిస్తూ శ్రీవారిని దర్శించుకోవాలి. అబ్దుల్ కలాం కంటే జగన్ గొప్పోడా ? జగన్ డిక్లరేషన్ ఎందుకివ్వరు? అని ప్రశ్నించారు.

# సమసమాజ స్ఫూర్తి ప్రదాత గుర్రం జాషువా

**- నివాళులర్పించిన టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు (చైతన్యరథం): సమసమాజ స్ఫూర్తి ప్రదాత గుర్రం జాషువా అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని నగరంపాలెంలోని గుర్రం జాషువా విగ్రహానికి ఎమ్మెల్యే మాధవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సంఘ సంస్కరణే లక్ష్యంగా ఆ మహనీయుడు సృష్టించిన సాహిత్యం ఎప్పటికీ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోదుంటే అతిశయోక్తి కాదన్నారు. తెలుగు సాహితీ లోకంలో ఆయన దిగ్గజ వ్యక్తిగా నిలిచిపోతారని, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జాషువా పోరాడారన్నారు. తన సాహిత్యంతో సమాజంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని మాధవి కొనియాడారు.

జనసేన పార్టీ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూ కల్తీ ఘటనను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామి గుడిలో శనివారం గుంటూరు జిల్లా జనసేనపార్టీ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు గళ్ళా మాధవి సంఘీభావం తెలిపారు.



# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యం

**పిల్లలకు పౌష్టిక ఆహారం అందించేందుకు ప్రజలను చైతన్య పరచాలి - టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి**

దర్శి (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అంగన్వాడీల ద్వారా పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందని టీడీపీ ఇన్ ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి వ్యాఖ్యానించారు. మండల కేంద్రమైన దొనకొండలో శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార వారోత్సవాలలో ఆమె పాల్గొన్నారు. వారితో పాటు మండల ఎంపీడీవో, సీడీపీవో భారతి, ఐటీసీ ప్రాజెక్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పిల్లల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ, అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రతి బిడ్డకు పౌష్టికాహారం అందేలా అందరూ బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం ఏ సంకల్పంతో అయితే భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేస్తుందో అది సక్రమంగా వారికి అందే విధంగా మనం బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు చైతన్యంతో ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని సకాలంలో అందేందుకు సహకరించాలని కోరారు. అధికారులు అప్రమత్తతో ఉండి సకాలంలో సరైన సమయంలో పిల్లలకు ప్రభుత్వం అందజేసే కోడిగుడ్లు, చిక్కిలతో పాటు ఇలా అనేక పౌష్టికాహార వస్తువులను వారికి అందించాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందన్నారు. నేను కూడా మీతో పాటు పౌష్టికాహారం అందించే కార్యక్రమం లో పాలు పంచుకుంటానని గొట్టిపాటి లక్ష్మి మాట ఇచ్చారు.



# పేద ప్రజలకు అన్నీ విధాలుగా సహకారం అందిస్తాం

**లబ్ధిదారులకు మేలు చేకూర్చటమే ఎన్డీయే లక్ష్యం - గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు గృహనిర్మాణ శాఖ మరియు నగర పంచాయతీ కమిషనర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని రాజానగర్ లో నిర్వహించిన "మన ఇళ్ళు - మన గౌరవం" కార్యక్రమంలో భాగంగా రాజానగర్ లో గృహ నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాడు వైసీపీ పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలకు తానే ఇళ్ళు కట్టిస్తానని చెప్పిన మాటను పక్కన పెట్టి కేవలం పేద ప్రజలకు లక్ష ఎనభై వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. తాను ఏర్పాటు చేసిన కాలనీల్లో కనీసం మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో పేద ప్రజల కోసం నిర్మించిన టిడ్కో గృహాలను జగన్‌రెడ్డి పేద ప్రజలపై అక్కసుతో వాటిని లబ్ధిదారులకు అందకుండా నిలిపివేశారన్నారు. కానీ 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రన్న కూటమి ప్రభుత్వం లబ్ధిదారుల గృహాలపై ఎటువంటి పక్షపాతం లేకుండా, గృహాలు నిర్మించుకున్న కాలనీల్లో మౌలిక వసతులు, త్రాగునీరు, రోడ్డు నిర్మాణాలు, విద్యుత్ దీపాలు వంటి వసతులను కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ లే అవుట్‌లలో లబ్ధిదారులు తమ గృహ నిర్మాణాలను డిసెంబర్ నాటికీ పూర్తి చేసుకోవాలని, పేదలకు ఎన్డీయే ప్రభుత్వం అన్నీ విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, నగర పంచాయతీ కమిషనర్ వెంకటదాసు, హౌసింగ్ ఈఈ శర్మ, డిఈ ఖదీర్ బాషా, ఎమ్మార్వో ఆంజనేయరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, కౌన్సిలర్లు బిల్లా రమేష్, పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, లోక్కు రమేష్, దేమా శ్రీరాములు, గడ్డం భాస్కర్ రెడ్డి, షేక్షావలి, దుత్తా బాలఈశ్వరయ్య, బొంతా లక్ష్మీదేవి, పిడ తల రమేష్‌రెడ్డి, బీజేపీ, టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు సొంతింటి కలను నిజం చేస్తాం

**- బ్రాహ్మణపల్లిని అందమైన ఎన్టీఆర్ గృహకాలనీగా తీర్చిదిద్దుతా**

**- మార్చిలోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి**

**- గృహ నిర్మాణ లబ్ధిదారులతో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

పుట్టపర్తి (చైతన్యరథం): పేదల సొంతింటి కలను సాకారం చేస్తామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో నిర్మించిన ప్రభుత్వ ఎన్టీఆర్ గృహ కాలనీని ఎమ్మెల్యే సందర్శించారు. అక్కడ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటనారాయణ అధ్యక్షతన శనివారం మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమంలో భాగంగా గృహ లబ్ధిదారుల తో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పుట్టపర్తి బ్రాహ్మణపల్లి గృహ నిర్మాణ కాలనీని అందమైన మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతానని ఆమె పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఒక ఇల్లు కట్టిందిలేదన్నారు. జగన్ పాలనలో పట్టణ గృహ నిర్మాణానికి లబ్ధిదారులకు లక్షా 80 వేల తో ఒక సెంట్ స్థలంలో, గ్రామీణ ప్రాంత ప్రజలకు 1.50 సెంట్లు మంజూరు చేసిందని గుర్తుచేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి రూ.4లక్షలతో పేదలకు ఉచితంగా ఇల్లు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుందని అన్నారు.



గత ప్రభుత్వంలో మంజూరైన ఇండ్లను మార్చి 2025 లోగా పూర్తి చేసుకోవాలని లేదంటే ఆ ఇళ్లన్నీ రద్దు అవుతాయని లబ్ధిదారులకు సూచించారు. పుట్టపర్తి నియోజకవర్గం లో గత ప్రభుత్వ హయాంలో 16701 ఇండ్లు మంజూరు కాగా వాటిలో 2528 ఇల్లు నిర్మాణం చేయలేదని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 1347 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 340 ఇల్లు పునాదులు కూడా నిర్మించుకోలేదని తెలిపారు. టిడిపి కూటమి పాలనలో ఈ మార్చి నాటికి 2602 ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకుందన్నారు . లబ్ధిదారులందరూ సకాలంలో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని సొంత ఇంటి కలలు సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## రాబిస్ మరణాలు లేకుండా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం

### ప్రపంచ రాబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బొండా ఉమా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



విజయవాడ (చైతన్యరథం): 2030 నాటికి మనుషులలో రాబిస్ మరణాలు లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ముత్యాలంపాడు వెటర్నరీ హాస్పిటల్ నందు ప్రపంచ రాబిస్ దినోత్సవం 2024 అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా రాబిస్ వ్యాధి గురించి అవగాహన పెంచడానికి, ఈ వ్యాధిని నిర్మూలించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాబిస్ అనేది ఒక వైరల్ ఇన్ఫెక్షన్ అని, ఇది సాధారణంగా కుక్కలు, పిల్లులు, గబ్బిలాలు వంటి జంతువుల కాటు ద్వారా మనుషులకు వ్యాపిస్తుందన్నారు. ఈ వైరస్ మెదడు, నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని కాబట్టి వెంటనే చికిత్స చేయకపోతే ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుందన్నారు. రాబిస్ వ్యాక్సిన్ తీసుకోవడం చాలా ముఖ్యమని, పశువైద్యులు, ప్రయోగశాల సిబ్బంది, వన్యప్రాణి సంరక్షకులు వంటి వారు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు. పెంపుడు జంతువులకు సకాలంలో వ్యాక్సిన్ వేయించాలని, ఒకవేళ ఎవరినైనా కుక్క కరిచిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. రేబిస్ వ్యాక్సిన్ తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వీధి కుక్కలు దాడులు అక్కడక్కడ నమోదు అవుతున్నాయని కుక్కల నుండి పిల్లలను దూరంగా ఉంచాలని అందుకు తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని బొండా ఉమా కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ హాస్పిటల్ అధికారులు పాల్గొన్నారు.



పారదర్శక పాలన అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సచివాలయాల పరిధిలో ఇంకా వృద్ధాప్య, వితంతు, ఒంటరి పింఛన్‌కు అర్హులెవరో గుర్తించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు.

## రాజకీయం చేయడానికే తిరుమలకు జగన్

- శ్రీవారి పట్ల విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదు?
- అన్యమతస్థులెవరు దర్శనానికి వెళ్లినా నిబంధనలు పాటించాల్సిందే
- తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహయాదవ్



తిరుపతి (చైతన్యరథం) : జగన్ రెడ్డి మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం చేయడానికే తిరుమల క్షేత్రానికి వచ్చారని తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి పట్ల విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అన్యమతస్థులెవరు దర్శనానికి వెళ్లినా ఆలయ నిబంధనలు పాటించాల్సిందేనని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఐదేళ్ల వైసీపీ పాలనలో తిరుమల క్షేత్రంలో చెప్పలేనన్ని అపచారాలు జరిగాయని, కొండపై పెద్దఎత్తున అవినీతి కార్యకలపాలు జరిగాయని, దోచుకోవడమే లక్ష్యంగా నాడు వైసీపీ నాయకులు వ్యవహరించారని మండిపడ్డారు. శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించే నెయ్యిని కల్తీ చేయడంతో పాటు ముడిసరుకులను సైతం నాణ్యత లేకుండా టెండర్లు పిలిచి దోచుకున్నారని అన్నారు. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు జగన్ రెడ్డి పాప పరిహారం పేరుతో చేపట్టిన యాత్ర కేవలం రాజకీయం కోసమేనని అంతేగానీ శ్రీవారిపై ఏమాత్రం ఆయనకు నమ్మకం, విశ్వాసం లేదన్నారు. డిక్లరేషన్ పై సంతకం పెట్టకుండా... ఆలయ నిబంధనలు పాటించకుండా... కుంటిసాకులు చెబుతూ తప్పించుకున్నారని అన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఎలాంటి అలజడులు జరగకుండా ఉండేందుకు తిరుమలలో పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉందని ఇటువంటి సమయంలో ప్రదర్శనలు చేయడం సరికాదన్న విషయం వైసీపీ నాయకులు తెలుసుకోవాలని గొల్ల నరసింహయాదవ్ హితవు పలికారు. తిరుమల శ్రీవారిని కూడా రాజకీయాల్లోకి లాగి జగన్ మరింత పెద్ద తప్పు చేశారని, చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

## డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేక డైవర్షన్ రాజకీయాలు

- జగన్ తిరుమల పర్యటను ఎవరూ అడ్డుకోలేదు
- సంప్రదాయాలు పాటించకుండా గౌరవిస్తున్నానంటే సరిపోదు
- మతవిద్వేషాలు రెచ్చగొట్టేందుకు యత్నించే వారు మానవత్వం గురించి మాట్లాడటమా?
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): పాప ప్రక్షాళన పేరుతో వైసీపీ నాయకుడు జగన్‌రెడ్డి చేపట్టిన తిరుమల పర్యటనను ఎవరూ అడ్డుకోలేదని, డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేక డైవర్షన్ రాజకీయాలకు తెరతీశారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిక్లరేషన్ ఇవ్వమంటే దళితులకు అంశాన్ని ముడిపెట్టి మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తిరుమల సాక్షిగా తప్పు చేయలేదని జగన్ చెప్పగలరా? అని మన్నవ మోహనకృష్ణ సవాల్ విసిరారు. శ్రీవారిని దర్శించుకునేందుకు ఏమాత్రం ఇష్టపడని జగన్... కుంటి సాకులు చెబుతూ నోటీసులు ఇచ్చారు అందుకే వెళ్లలేకపోయినట్లు మీడియా ముందు అబద్ధాలు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని ఎవరైనా, ఎప్పుడైనా నిర్మొహమాటంగా దర్శించుకోవచ్చునని, కానీ ఆలయ సంప్రదాయం ప్రకారం అన్యమతస్తులు తప్పనిసరిగా డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని ఇందుకు ఎలాంటి మినహాయింపులు ఉండవన్నారు. ప్రతిఒక్కరు తిరుమల ఆచారాలను పాటించాల్సిన అవసరం ఉందని, జగన్ ఎప్పుడూ సతీసమేతంగా తిరుమలకు వెళ్లలేదన్నారు. తిరుమల శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణలోనూ జగన్ ఎక్కడా నిబంధనలు పాటించలేదని, తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వడానికి వచ్చిన ఏమిటీ సమస్య? అని ప్రశ్నించారు. మతం అనేది విశ్వాసం, నమ్మకంతో ముడిపడిన అంశమని, తన మతం,ఆచారాలను పాటిస్తూనే... పరమతాన్ని గౌరవించాలనే కనీస ఇంగితం కూడా జగన్‌కు లేకపోవడం దారుణమన్నారు. లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని, తమిళనాడుకు చెందిన ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇవ్వడానికి అనేక రూల్స్ మార్చారని తేలిందన్నారు. కనీస అర్హత లేకపోయినా రూల్స్ మార్చి ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇచ్చారని, అలాగా ఆ డెయిరీ నెయ్యి కేంద్ర ఆరోగ్యశాఖ చేసిన పరీక్షల్లోనూ కల్తీగా తేలిందన్నారు. వీటన్నింటిపై ఇప్పుడు ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపట్టి నివేదికలు సిద్ధం చేస్తుందని, ఆ సిట్ నివేదికలో అసలు విషయాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే జగన్ అండ్ కో ఎదురుదాడికి దిగిందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో తిరుమల కొండపై లెక్కలేనన్ని అవకతవకలు జరిగాయని, శ్రీవారి క్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మార్చేసి దోచుకున్నారని మోహనకృష్ణ మండిపడ్డారు. నెయ్యి కొనుగోళ్ల టెండర్లలోనే ఇంత కక్కుర్తిపడ్డ నాటి ఛైర్మన్ వై.వీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు... అసలు శ్రీవారి నగలు ఉంచారా? లేక వాటిని కూడా కైంకర్యం చేశారా? అనే అనుమానం కలుగుతోందన్నారు. వైసీపీ హయాంలో తిరుమల కొండపై జరిగిన ప్రతి విషయంపై సిట్ అధికారులు దర్యాప్తు చేయాలని ముఖ్యంగా శ్రీవారి ఆస్తులు, బంగారు నగలపై ఆడిట్ జరపాలని మోహన్ కృష్ణ డిమాండ్ చేశారు.

## సనాతన ధర్మంపై జగన్‌రెడ్డి దాడి

- ఆలయ సంప్రదాయాలను అపవిత్రం చేయడమే అజెండా
- డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకనే కుంటి సాకులు
- మతాల మధ్య వైషమ్యాలు పెంచేందుకే దళితులు మానవత్వం అంటూ గగ్గోలు
- తిరుమల లడ్డూ అపచారంపై గుంటూరులో నినదించిన నారీగళం
- జగన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని గుంటూరులో భారీగా మహిళా ర్యాలీ



గుంటూరు (చైతన్యరథం): తిరుమల క్షేత్రాన్ని గత ఐదేళ్లుగా ఇష్టానుసారంగా దోచుకున్న వైసీపీ నాయకులు ఇప్పుడు ఆ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రజల మధ్య, మతాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ సంప్రదాయాలను అపవిత్రం చేసిన జగన్‌రెడ్డికి శ్రీవారి గురించి మాట్లాడే అర్హత ఎక్కడదని ప్రశ్నించారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జరిగిన కల్తీ విషయంలో వైసీపీ నాయకులు క్షమాపణలు చెప్పి తగిన శిక్ష అనుభవించేందుకు సిద్ధం కావాలని డిమాండ్ చేస్తూ శనివారం గుంటూరులోని తెలుగు మహిళలు నారీగళం పేరుతో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. బృందావన్ గార్డెన్స్ లోని వెంకటేశ్వరస్వామి వారి ఆలయం నుంచి బ్రాడిపేటలోని సీతారాముల వారి ఆలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ర్యాలీ నిర్వహకులు ముత్తినేని శివలీల, గుంటుపల్లి యామిని తదితరులు మాట్లాడుతూ... తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిపై విశ్వాసం ఉంటే జగన్ డిక్లరేషన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకనే జగన్ తిరుపతి పర్యటన రద్దు చేసుకున్నారని, డిక్లరేషన్ ఇవ్వమంటే నా మతం మానవత్వం అంటూ.. జగన్ అమాకత్వంగా నటిస్తున్నారని మండిపడ్డారు. దళితుడైన సుబ్రహ్మణ్యంను మీ పార్టీ ఎమ్మెల్సీ చంపి డోర్ డెలివరీ చేసినప్పుడు నీ మానవత్వం ఏమైంది? ప్రశ్నించారు. తన తండ్రి హత్య కేసులో న్యాయం చేయాలంటూ సునీతారెడ్డి కన్నీరు కార్చినప్పుడు నీ మానవత్వం ఏమైంది?. అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదల పొట్ట కొట్టడమేనా నీ మానవత్వం?. హిందువులుగా ఉన్న దళితులు శ్రీవారిని దర్శించుకోవడం లేదా?. టీటీడీలో నిబంధనలు కులానికి కాదు.. మతానికని జగన్ కి తెలియదా? అని శ్రీధర్ శర్మ నిలదీశారు. వైసీపీ పాలనలో తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేశారని, స్వామివారి లడ్డూలో ఉపయోగించే నెయ్యిలో గొడ్డు మాంసం నుంచి తీసిన కొవ్వులను కలపడం దుర్మార్గమన్నారు. ఏ మతాన్ని ఆచరించినా... ఏ దేవుడ్ని పూజించినా హిందూ సంప్రదాయాన్ని కూడా గౌరవించాల్సిన బాధ్యత జగన్మోహన్‌రెడ్డిపై ఉంది. కానీ అందుకు భిన్నంగా మొదటి నుంచి కూడా టీటీడీ పవిత్రతను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీశారు. టీటీడీ బోర్డును రాజకీయ ఉపాధి కేంద్రంగా మార్చేశారు. స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించేటప్పుడు సతీసమేతంగా వెళ్లడం ఆచారం. అది జరగకపోగా ఏకంగా కోట్ల రూపాయలతో టీటీడీ సెట్టింగ్‌నే తాడేపల్లి ప్యాలెస్‌లో వేసుకున్నారు. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వెళ్లేటప్పుడు డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధనను ఉల్లంఘించారు. పాదరక్షలతో జగన్ తిరుమల మాఢవీధుల్లో తిరిగారు. బాబాయి వైవీ సుబ్బారెడ్డి సతీమణి చేతిలో ఎప్పుడూ బైబిల్ ఉంటుంది. శ్రీవారి మండపంలో కూర్చొని జగన్మోహన్ రెడ్డి పేరుతో గోవింద నామాలు పలికించారు. పింక్ డైమండ్ అంటూ దుష్ప్రచారం చేశారు. తిరుమలలో అన్యమతస్థులను నియమించారు. బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం చేశారు. టీటీడీ వెబ్ సైట్‌లో అశ్లీల లింక్‌లు, కొండపై అన్యమత గుర్తులతో తిరుమల పవిత్రతను దెబ్బతీశారు. నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ నాయకులు, మంత్రులు వందలాది మందిని వెంటబెట్టుకుని వెళ్లి వీఐపీ దర్శనాలు చేయించారు. సామాన్య భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో ఉంచి తీవ్ర అసౌకర్యానికి గురిచేశారు. శ్రీవారి అన్న ప్రసాదాలను కల్తీ చేశారు. ఇలా ఒక్కటేమిటి అనేక పాపాలు చేసి వైసీపీ నాయకులు ఇప్పుడు తిరుమల క్షేత్రం గురించి మాట్లాడటం వింతగా ఉందన్నారు. జగన్ గురించి పూర్తిగా తెలిసి మొన్నటి ఎన్నికల్లో వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని, అయినా ఇప్పటికీ అతనికి సిగ్గు రాకపోవడం బాధాకరమన్నారు. జరిగిన తప్పుకు ప్రాయశ్చిత్తం మానేసి ఎదురుదాడి చేయడం దుర్మార్గమన్నారు. జగన్ రెడ్డి డ్రామాలు ఆపకపోతే ధార్మిక సంఘాలు, హిందూ సంఘాలు, స్వామీజీలు, ప్రజలు కలిసి తగు రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచమర్తి కల్పన, కొమ్మినేని అఖిల దాసరి రాము, యస్.అనీషా, మానం పద్మ, మన్నె సుజాత, వై.శైలజ, రేపాక పద్మావతి, షేక్ బాజీ.ఎండపల్లి శబరి, వేమూరి రాజకుమార్, వంగవీటి చైతన్య, చిలుమూరు ఫణి, నందివెలుగు చందు, కొమ్మిన నరేష్, వడ్లమూడి నాగేశ్వరరావు, మల్లెంకొండ సాంబశివరావు, రాచకొండ నాని, కూరపాటి కిషోర్, వెలమకంటి శీను, రామడుగు మనోహర్, భాగవతుల రవి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# 'ధూమ్ 4'లో విలన్‌గా రణ్‌బీర్ కపూర్.?

బాలీవుడ్ బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ ధూమ్ 4 సినిమాకు విలన్‌లు దొరికినట్లు తెలుస్తుంది. ఇప్పటికే ధూమ్ ఫ్రాంచైజీలో మూడు సినిమాలు రాగా.. బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. అయితే నాలుగో పార్ట్ ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఇన్ని రోజులు ధూమ్ 4 సినిమాలో విలన్‌గా కోలీవుడ్ నటుడు సూర్య నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలకు చెక్ పెడుతూ.. బాలీవుడ్ నుంచి క్రేజీ కాంబో బయటకు వచ్చింది. ఈ సినిమాలో విలన్స్‌గా బాలీవుడ్ బాద్‌షా షారుఖ్‌తో పాటు రణ్‌బీర్ కపూర్ నటించబోతున్నట్లు తెలుస్తుంది.

ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆదిత్య చోప్రా రణ్‌బీర్ కపూర్‌ను సంప్రదించగా.. రణ్‌బీర్ ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్ పండగా అని చెప్పుకోవచ్చు. యానిమల్ తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో రణ్‌బీర్ కనిపించబోతున్నాడు. మరోవైపు షారుఖ్ కూడా నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

ఇప్పటివరకు ధూమ్ ఫ్రాంచైజీ నుంచి మూడు సినిమాలు రాగా మూడు సినిమాలు బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇక ఈ సినిమాలల్లో హీరోల కంటే విలన్‌లకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటుదన్న విషయం తెలిసిందే. ఫస్ట్ పార్ట్‌లో జాన్ అబ్రహం విలన్‌గా నటించగా.. ధూమ్ 2లో హృతిక్ రోషన్ విలన్‌గా నటించి మెప్పించాడు. ఒక థర్డ్ పార్ట్‌లో అయితే బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ నటించి రూ.500 కోట్లకు వసుళ్లను సాధించాడు. అయితే ఈ మూడు పార్ట్‌లలో అభిషేక్ బచ్చన్ హీరోగా నటించి అలరించాడు. యష్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో రాబోతున్న ఈ సినిమాకు కూడా ఫస్ట్ మూడు పార్ట్‌లకు కథను అందించిన ఆదిత్య చోప్రానే 'ధూమ్ 4'కు కూడా కథను అందించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# రేపు సత్యదేవ్ 'జీబ్రా' గ్లింప్స్



ట్యాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'జీబ్రా' ఇప్పటికే షూటింగ్ పనులు ముగించుకుని రిలీజ్‌కి రెడీ అయ్యింది. ఈ చిత్రాన్ని ఈశ్వర్ కార్తీక్ డైరెక్ట్ చేయగా డాలి ధనంజయ ఈ సినిమాలో మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన ఈ మూవీ పోస్టర్స్ ప్రేక్షకుల్లో మంచి బజ్‌ని క్రియేట్ చేశాయి. అయితే, తాజాగా ఈ సినిమా నుండి మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ వదిలారు మేకర్స్.

'జీబ్రా' చిత్రానికి సంబంధించి 'ది వరల్డ్ ఆఫ్ జీబ్రా' వీడియో గ్లింప్స్‌ను సెప్టెంబర్ 30న రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ వీడియో గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉండబోతుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో మేకర్స్ రూపొందించారు.

ఈ సినిమాలో సత్యరాజ్, ప్రియా భవాని శంకర్, సునీల్, జెన్నిఫర్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నాడు. దీపావళి కానుకగా ఈ చిత్రాన్ని అక్టోబర్ 31న రిలీజ్ చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు.

# జై షా కీలక నిర్ణయం..ఐపీఎల్‌లో ఇకపై ఆటగాళ్లకు కాసుల వర్షం



ఐపీఎల్ 2025 ఆడే ఆటగాళ్లపై కాసుల వర్షం కురవనుంది. ఆటగాళ్లకు మ్యాచ్ ఫీజును నిర్ణయిస్తూ బీసీసీఐ కార్యదర్శి జై షా శనివారం చారిత్రక ప్రకటన విడుదుల చేశారు. ఆటగాళ్లకు ఆడిన ఒక్కో మ్యాచ్‌కు రూ.7.5 లక్షల మ్యాచ్ ఫీజును అందించనున్నట్లు తెలిపారు. ఒప్పందం చేసుకున్న మొత్తానికి ఇది అదనంగా లభిస్తుందని వెల్లడించారు.

లీగ్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడితే ఒప్పందం మొత్తానికి అదనంగా రూ.1.05 కోట్లు దక్కుతాయని జై షా వివరించారు. అన్‌క్యాపడ్, ఎమర్జింగ్ ప్లేయర్లకు ఇది జాక్‌పాట్ వంటిది. ఆర్థికంగా ఆటగాళ్ల జీవితాలు మారిపోతాయి. జీతాల కోసం ఫ్రాంచైజీలకు ఓ సీజన్‌కు రూ.12.60 కోట్లు కేటాయిస్తున్నట్లు జై షా పేర్కొన్నారు.

"ఐపీఎల్‌లో ఇది చారిత్రక నిర్ణయంగా భావిస్తున్నాం. మన క్రికెటర్లకు మ్యాచ్ ఫీజును ప్రవేశపెడుతున్నాం. ఓ మ్యాచ్‌కు రూ.7.5 లక్షల ఫీజును అందించనున్నాం. ఓ క్రికెటర్ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడితే కాంట్రాక్ మొత్తంతో పాటు అదనంగా రూ.1.05 కోట్లు పొందుతాడు. సీజన్‌కు ప్రతి ఫ్రాంచైజీకి మ్యాచ్ ఫీజు కింద రూ.12.60 కోట్లు కేటాయిస్తున్నాం. ఇది ఐపీఎల్‌కు, మన ప్లేయర్లకు కొత్త శకం" అని జై షా ట్వీట్ చేశారు.

అన్‌క్యాపడ్ ప్లేయర్లకు, కనీస ధర దక్కించుకున్న ఆటగాళ్లకు ఇది వరంగా మారుతుంది. ఉదాహరణకు ఓ ఆటగాడు కనీస ధర రూ.20 లక్షలతో ఓ ఫ్రాంచైజీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అతడు సీజన్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడితే రూ. 20 లక్షలతో పాటు అదనంగా రూ.1.05 కోట్లు పొందుతాడు. అయితే ఇది పూర్తిగా మన భారత ప్లేయర్లకు మాత్రమేనా? విదేశీ ఆటగాళ్లకు కూడా వర్తించనుందా అనే విషయంపై స్పష్టత లేదు. జై షా చేసిన ట్వీట్‌లో 'మన ప్లేయర్లకు' అని సంబోధించాడు. దీంతో కేవలం భారత ఆటగాళ్లకు మాత్రమే ఫీజు అందిస్తారని తెలుస్తోంది.

## భారత్, బంగ్లాదేశ్ రెండో టెస్టు..

# ఒక్క బంతి పడకుండానే రెండో రోజు ఆట రద్దు

కాన్పూర్ వేదికగా భారత్ - బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టు రెండో రోజు వర్షార్పణమైంది. వరుణుడు తీవ్ర ప్రతాపం చూపించడంతో ఒక్క బంతి పడకుండా రెండో రోజు ఆట రద్దయింది. అయితే మధ్యాహ్నం 2 గంటల సమయంలో వర్షం తగ్గుముఖం పట్టింది. కానీ మైదానం పూర్తిగా తడిసిపోయింది. మిగిలిన సమయంలో ఔట్ ఫీల్డ్‌ను మెరుగుపర్చడం కష్టమని భావించిన అంపైర్లు రెండో రోజు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

శనివారం ఉదయం నుంచి మైదానంలో కవర్లను కప్పి ఉంచారు. రేపు ఆట జరిగే అవకాశం ఉంది. అయితే సజావుగా సాగడం అనుమానమే అనిపిస్తోంది. వర్షం ముప్పు ఉంది. కాగా, ఇవాళ లంచ్ విరామానికి ముందే ఇరు జట్లు ఆటగాళ్లు మైదానాన్నివిడిచి హోటల్‌కు చేరుకున్నారు. మైదానం సిద్ధమవ్వడానికి ఆలస్యం అవుతుందని భావించి హోటల్‌కు ముందుగానే వెళ్లిపోయారు.

కాగా, వరుణుడు ప్రభావంతో తొలి రోజు ఆటలో కేవలం 35 ఓవర్లు మాత్రమే జరిగిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆట ముగిసేసరికి బంగ్లాదేశ్ 35 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసింది. ముష్ఫికర్ రహీమ్ (6), మోమినుల్ హక్ (40) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు, అశ్విన్ ఒక వికెట్ తీశారు. తడి ఔట్ ఫీల్డ్ కారణంగా తొలి రోజు ఆట గంట ఆలస్యంగా మారింది. అయితే వరుణుడు ఎంట్రీ ఇవ్వడంతో లంచ్ విరామ సమయానికి ముందే ఆటగాళ్లు మైదానాన్ని వీడారు.

రెండో సెషన్ ప్రారంభమైన కాసేపటికే వర్షం పడటంతో అంపైర్లు తొలి రోజు ఆట ముగిసిందని ప్రకటించారు. అయితే టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. యువ పేసర్ ఆకాశ్ దీప్ బంగ్లాదేశ్ ఓపెనర్ జకీర్ హసన్(0)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. 24 బంతులాడి ఒక్క పరుగు కూడా చేయకుండా జకీర్ పెవిలియన్ చేరాడు. సెకండ్ స్లిప్ యశస్వి జైస్వాల్ స్టన్నింగ్ క్యాచ్‌తో వెనుదిరిగాడు.



కాసేపటికే మరో ఓపెనర్ షెడ్‌మన్ ఇస్లామ్(24)ను కూడా ఆకాశ్ దీప్ ఔట్ చేశాడు.వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు.క్రీజులోకి వచ్చిన కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో (27) బౌండరీలతో జోరు కనబర్చాడు. అయితే క్రీజులో పాతుకుపోయే ప్రయత్నం చేసిన అతన్ని అశ్విన్ ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్ చేర్చాడు. దాంతో బంగ్లాదేశ్ 80 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. అనంతరం క్రీజులోకి వచ్చిన ముష్ఫికర్ రహీమ్‌తో మోమినుల్ హక్ మరో వికెట్ పడకుండా ఆచితూచి ఆడారు.



# 'దేవర' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు

'దేవర' అండర్ వాటర్ సీక్వెన్స్ కోసం చాలా కష్టపడాల్సి వచ్చిందని ఎన్టీఆర్ తెలిపారు. ఆయన కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'దేవర'. జాన్వీ కపూర్ కథానాయిక. తాజాగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అంతేకాదు, తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.172 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు చిత్ర బృందం తెలిపింది. మరోవైపు ఈ మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో పర్యటిస్తున్న ఎన్టీఆర్ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

"ఆర్ఆర్ఆర్ కోసం చాలా రోజులు నీళ్లలోనే ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు మా దర్శకుడు కొరటాల శివ కూడా నన్ను వదల్లేదు. 'దేవర పార్ట్-1'తో ఇక అయిపోతుందేమో అనుకున్నా. కానీ, మీ అందరి నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే 'దేవర పార్ట్-2'కు కూడా వాటర్ సీక్వెన్స్ తప్పేలా లేదు. వీఎఫ్‌ఎక్స్‌కు నేనేమీ బ్రాండ్ అంబాసిడర్ కాదు. ఈ విషయంలో ఎస్‌ఎస్ రాజమౌళి ఎంతసేపైనా మాట్లాడతారు. ఒక నటుడిగా అది ఎంత కష్టమో నాకు బాగా తెలుసు. వీఎఫ్‌ఎక్స్ ద్వారా వాటర్ క్రియేట్ చేసి, అది నిజమైనదిగా కనిపించేలా చేయడం చాలా కష్టం"

"క్లైమాక్స్‌లో వచ్చే షార్క్ సీన్, అండర్ వాటర్ సీక్వెన్స్ కోసం 35 రోజులకు పైగా పనిచేశాం. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నీళ్లలో దిగుతూ బయటకు వస్తూ ఉండాల్సి వచ్చేది. ఆ సన్నివేశాలన్నీ అద్భుతంగా రావడానికి చాలా మంది కష్టపడ్డారు. ముఖ్యంగా వీఎఫ్‌ఎక్స్ టీమ్ అద్భుతంగా పనిచేసింది. సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైనర్ సాబు శిరిల్, ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్, సంగీత దర్శకుడు అనిరుద్ ప్రతి ఒక్కరూ సినిమాకు మూలస్తంభాల్లా నిలిచారు" అని ఎన్టీఆర్ పేర్కొన్నారు.

మరోవైపు ఉత్తర అమెరికాలో 'దేవర' కాసుల వర్షం కురిపిస్తోంది. శనివారం సాయంత్రానికి 4 మిలియన్ డాలర్లకు పైగా రాబట్టినట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఓవర్సీస్లో దేవర హవా కొనసాగుతోందని తెలిపింది. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటించిన మూవీలో ప్రకాశ్ రాజ్, శ్రీకాంత్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# కుటుంబ పార్టీలతో కాశ్మీర్ ప్రజలు విసిగిపోయారు: మోదీ



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఈనేపథ్యంలోనే జమ్మూలో భాజపా ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. భారీగా హాజరైన ప్రజలనుద్దేశించి మోదీ ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.

కాంగ్రెస్, ఎన్సీపీ, పీడీపీ ఈ మూడు కుటుంబ పార్టీలతో జమ్మూకశ్మీర్ ప్రజలు విసిగిపోయారని ప్రధాని విమర్శించారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్షను ఈ ప్రాంత ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, రక్తపాతానికి దూరంగా ఉండాలని వారు ఆకాంక్షిస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన జవాన్ల విలువ కాంగ్రెస్కు తెలియదంటూ ఆ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు.

"కాంగ్రెస్ హయాంలో సరిహద్దుల్లో కాల్పులు జరిగినప్పుడల్లా ఆ పార్టీ తెల్ల జెండాలను ఎగురవేసింది. కానీ, భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. భారత్ ఉగ్రవాదులపై ఎదురుకాల్పులకు దిగింది. 2016 సెప్టెంబరు 28 రాత్రి సర్జికల్ స్ట్రైక్ జరిగింది. శత్రువుల భూభాగంలోకి వెళ్లి దాడి చేయగలిగిన నవ భారత్‌ను నాడు ప్రపంచమంతా చూసింది. దేశ రక్షణ కోసం జవాన్లు చేసిన త్యాగం విలువ ఆ పార్టీకి తెలియదు. వారిని ఎన్నడూ గౌరవించలేదు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ సైనికులకు మాయమాటలు చెప్పింది. 'వన్ ర్యాంక్, వన్ పెన్షన్' ఇస్తామంటూ వారిని ఎదురుచూసేలా చేసింది" అని తీవ్ర ఆరోపణలు చేశారు.

**పూర్తి మెజారిటీతో అధికారంలోకి..**

జమ్మూకశ్మీర్ లోని ఏడు జిల్లాల పరిధిలో తొలిదశ కింద 24 శాసనసభ నియోజకవర్గాలకు ఇటీవల జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 61 శాతం పోలింగ్ నమోదవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రజలకు అభినందనలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. "ఈ విజయదశమి మనందరికీ ఎంతో ప్రత్యేకం. జమ్మూకశ్మీర్లో తొలిసారిగా భాజపా ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది. పూర్తి మెజారిటీ అధికారంలోకి వస్తుంది" అని విశ్వాసం వ్యక్తంచేశారు.

# అమరుల కుటుంబాలకు రూ.2 కోట్లు..

## హరియాణాలో మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్

హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ తీవ్రంగా యత్నిస్తోంది. ఓటర్లను ఆకట్టుకునేలా పలు హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. రైతుల సంక్షేమం, అమరవీరుల కుటుంబాలను ఆకట్టుకునేలా దీన్ని రూపొందించింది. హరియాణా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ హుడా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ మేనిఫెస్టోను విడుదల చేశారు.

ఇటీవల ఏడు గ్యారంటీలతో మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్.. పలు హామీలతో మరో మేనిఫెస్టోను రూపొందించింది. రైతుల సంక్షేమం కోసం ఓ కమిషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. దీంతో పాటు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాలకు రూ. 2 కోట్లను ప్రకటించింది. మూడు సాగు చట్టాల రద్దు కోసం జరిగిన పోరాటంలో అమరులైన రైతులకు స్మారక చిహ్నం ఏర్పాటు చేయడంతో పాటు 736 మంది రైతులకు అమరవీరుల హోదా ఇస్తామని తెలిపింది. బాధిత కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది.

రైతుల అభివృద్ధి కోసం సబ్సిడీపై డీజిల్ అందిస్తామని.. అందుకోసం డీజిల్ కార్డులను జారీ చేస్తామని పేర్కొంది. పరువు హత్యలు, ఇతర నేరాలను నివారించేందుకు కఠిన చట్టాలను రూపొందిస్తామని.. హరియాణాను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చింది. అందుకోసం డీ-అడిక్షన్ కమిషను ఏర్పాటు చేస్తామని పేర్కొంది.

కాంట్రాక్టు ఉద్యోగాల కోసం భాజపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హరియాణా కుశాల్ రోజ్ ర్ నిగమ్'ను రద్దు చేస్తామని పేర్కొంది. పేపర్ లీక్ సమస్యలను పరిష్కరించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. ఫలితాలు 8న విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్, భాజపాతో సహా ఇతర పార్టీలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఇటీవల ఏడు గ్యారంటీలతో మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్.. తాజాగా మరోసారి హామీల వర్షం కురిపించింది.

# నేపాల్‌లో భారీ వరదలు.. 39 మంది మృతి



నేపాల్‌లో వరదలు బీభత్సం సృష్టించాయి. నేపాల్‌లో గతకొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎనిమిది జిల్లాల్లో దాదాపు 39మంది మరణించారు. సుమారు 11మంది గల్లంతైనట్లుగా అధికారులు పేర్కొంటున్నారు. ఆకస్మిక వరదలు పోటెత్తడంతో దేశంలోని అనేక ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. ఈ వరదలు మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని విపత్తు ప్రతిస్పందన అధికారులు హెచ్చరిస్తున్నారు.

వరదలు పోటెత్తుతుండటంతో ఖాఠ్మాండూలో 9మంది, లలిత్పూర్లో 16 మంది, భక్తపూర్‌లో ఐదుగురు, కపాలన్ చౌక్ లో ముగ్గురు, పంచతార్, ధనూటాలో ఇద్దరు, ఝాపా, దాడింగ్‌లో ఒక్కొక్కరు చొప్పున మరణించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. 226 ఇళ్లు పూర్తిగా నీటమునిగిపోయాయని, బాధిత ప్రాంతాల్లో దాదాపు 3,000 మంది భద్రతా సిబ్బంది. సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని అధికారులు వెల్లడించారు. నేపాల్ సాయుధ పోలీసు దళానికి చెందిన 1,947 మంది భద్రతా సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు.

వరద ప్రభావ ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి 23 రాఫ్టింగ్ బోట్లను సిద్ధం చేశారు. ఇప్పటి వరకు 760 మందిని రక్షించినట్లుగా వెల్లడించారు.

**బిహార్‌కు తీవ్ర వరద ముప్పు..**

పొరుగు దేశం నేపాలన్న వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. కాగా ఈ ప్రభావం బిహార్‌పై పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ నుంచి కొన్ని నదులు బిహార్‌లోకి ప్రవహిస్తాయి. ఆ నదులకు వచ్చే ఆకస్మిక వరదలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను ముంచెత్తే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

పశ్చిమ, తూర్పు చంపారన్, సీతామర్హి, షెయోర్, ముజఫర్పూర్, గోపాల్ గంజ్, సివాన్, సరన్, వైశాలి, పట్నా, జెహనాబాద్, మధుబని, భోజ్‌పూర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఆయా జిల్లాల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కోసి, గండక్ నదులు ఉప్పొంగుతుండటంతో జలవనరుల శాఖ ఇప్పటికే వరద హెచ్చరికలు జారీ చేసింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా గండక్ నదిపై ఉన్న వాల్మీకినగర్ బ్యారేజీలో కొన్ని గేట్లను ఎత్తి 6.87 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు పేర్కొంది.

# బీరుట్‌ని విడిచి వెళ్లండి..

## ఇజ్రాయెల్ హెచ్చరిక



హెజ్ బొల్లాపై ఇజ్రాయెల్ దాడుల పరంపర కొనసాగుతుంది. ఈ తరుణంలో బీరుట్‌లోని దాహియాతో పాటు పొరుగుప్రాంత ప్రజలు తమ ఇళ్లను వదిలివెళ్లాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ హెచ్చరించింది. ఈమేరకు ఎక్స్‌లో ఓ వీడియోని పోస్ట్ చేశారు.

'మా యుద్ధం హెజ్ బొల్లాతో కానీ.. లెబనాన్ ప్రజలతో కాదు. ఇజ్రాయెల్ పౌరులు లక్ష్యంగా హెజ్బొల్లా దాదాపు 1,50,000 రాకెట్లు లెబనాన్‌లో ఉంచింది. వాటిల్లో కొన్ని వ్యూహాత్మకంగా పౌరులు నివసించే ప్రాంతాల్లో ఉంచింది. మేము ఆ ప్రాంతాలను నిర్వీర్యం చేయాలని నిర్ణయించుకున్నాం. కాబట్టి ప్రజలు వెంటనే ఆ ప్రాంతాలను విడిచివెళ్లండి' అని ఐడీఎఫ్ పేర్కొంది.

ఇక, ఉత్తర ఇజ్రాయెల్ లోని పౌరులను హెజ్‌బొల్లా లక్ష్యంగా చేసుకున్నట్లు ఐడీఎఫ్ అధికారి పేర్కొన్నారు. లెబనాన్ నుంచి ప్రయోగించిన రాకెట్‌తో ఆ ప్రాంతం మొత్తం దెబ్బతిన్నట్లు వెల్లడించారు. తమ పౌరులను లక్ష్యంగా చేసుకున్న హెజ్ బొల్లా నుంచి తమ దేశ ప్రజలతో పాటు, గాలి, సముద్రాన్ని రక్షించుకుంటామన్నారు.

ఇదిలా ఉండగా.. లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ శుక్రవారం విరుచుకుపడింది. ఈ దాడిలో 300 మంది మృతి చెందినట్లు అక్కడి మీడియా నివేదించింది.

# టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం



తమిళనాడులోని టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఫ్యాక్టరీలోని రసాయన గోదాములో పేలుడు సంభవించడంతో ఈ ఘటన జరిగింది. పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణగిరి జిల్లా ఉద్దానపల్లిలోని టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (టీఈపీఎల్)లో గల మొబైల్ ఫోన్ యాక్సెసరీస్ పెయింటింగ్ యూనిట్లోని రసాయన గోదాములో శనివారం ఉదయం 5.30 గంటలకు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన సిబ్బంది గోదాములో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ సురక్షితంగా బయటకు తరలించారు. ప్రమాదం ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని ఏడు ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలు అదుపులోకి తెచ్చారు. ఈ కంపెనీలో TEPL సంస్థ ఐఫోన్లలో వాడే వివిధ ఉపకరణాలను ఉత్పత్తి చేస్తోంది. సుమారు 4,500 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో రాత్రిపూట విధుల్లో ఉన్న ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వారు వెంటనే అప్రమత్తమ వడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు పేర్కొన్నారు. పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో కొందరు ఉద్యోగులు శ్వాస సంబంధిత ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వారిని ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ప్రభావిత ప్రాంతంలో 100 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించినట్లుగా ఎస్పీ తంగదురై వెల్లడించారు.

# హెజ్ బొల్లా చీఫ్ నస్రల్లా మృతి.. వెల్లడించిన ఇజ్రాయెల్



హెజ్‌బొల్లా లక్ష్యంగా దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ శుక్రవారం భీకర స్థాయిలో విరుచుకుపడింది. ఈ క్రమంలోనే బీరుట్లోని హెజ్ బొల్లా ప్రధాన కార్యాలయంపై విధ్వంసకర బాంబులను ప్రయోగించింది. ఈ దాడుల్లో హెజ్ బొల్లా అధిపతి హసన్ నస్రల్లా మరణించినట్లు తాజాగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధ్రువీకరించింది. ఈ మేరకు తమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసిం ది. "నస్రల్లా ఇక ఈ ప్రపంచాన్ని ఉగ్రవాదంతో భయభ్రాంతులకు గురిచేయ లేదు" అని రాసుకొచ్చింది. అటు ఇజ్రాయెల్ వార్ రూమ్ దీనిపై స్పందిం చింది. 'ఆపరేషన్ న్యూ ఆర్డర్' మిషన్ విజయవంతమైనట్లు వెల్లడించింది.

శుక్రవారం రాత్రి దక్షిణ లెబనాన్‌లోని దాహియాలోని నివాసగృహాల కింద భూగర్భంలో ఉన్న హెజ్ బొల్లా ప్రధాన కార్యాలయంపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో నస్రల్లా ఇదే కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తమకు పక్కా సమాచారం వచ్చిందని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ దాడుల్లో భవనం పూర్తిగా ధ్వంసమైందని, ఇందులో నస్రల్లా సహా ఎవరూ బతికే అవకాశాలు లేవని ఆ తర్వాత ఐడీఎఫ్ అభిప్రాయం వ్యక్తం చేసింది. తాజాగా అతడు మృతిచెందినట్లు ధ్రువీకరించింది.

ఈ దాడుల్లో ఆరుగురు మృతిచెందినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. నస్రల్లా మరణ వార్తలపై హెజ్ బొల్లా ఇంకా స్పందించలేదు. అయితే, నిన్న రాత్రి నుంచి అతడు కాంటాక్ట్ లేదని హెజ్ బొల్లా వర్గాలు వెల్లడించాయి. అటు నస్రల్లా కుమార్తె కూడా మరణించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. దక్షిణ బీరుట్లోని హెజ్ బొల్లా స్థావరాలపై జరిపిన వైమానిక దాడుల్లో జైనబ్ నస్రల్లా మరణించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆమె మృతిని కూడా హెజ్‌బొల్లా గానీ, లెబనాన్ అధికారులు గానీ ధ్రువీకరించలేదు.

శనివారం ఉదయం కూడా లెబనాన్‌లోని బెకా వ్యాలీలో ఐడీఎఫ్ వైమానిక దాడులతో విరుచుపడింది. ఇందులో హెజ్‌బొల్లా క్షిపణి యూనిట్ కమాండర్ మహమ్మద్ అలీ ఇస్మాయిల్‌ను మట్టుబెట్టినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ తెలిపింది. మరోవైపు, బీరుట్‌లో దాడుల నేపథ్యంలో హెజ్‌బొల్లా ప్రతీకార చర్యలకు దిగింది. ఇజ్రాయెల్ భూభాగాలను లక్ష్యంగా చేసుకుని రాకెట్లతో విరుచుకుపడింది.